నేను అందరికీ పదే పదే చెబుతుంటాను---ఏదైనా ఆహారం తీసుకునే ముందు, "అన్నదాత సుఖీభవ" (నాకు ఆహారాన్ని అందించిన వారు సుఖంగా ఉండాలి) అని అనుకోండి. అదేవిధంగా, ఉదయాన్నే నిద్రలేవగానే "ఓం నమో నారాయణ" లేదా "ఓం నమః శివాయ" అని స్మరించండి. ఏదైనా అశుభం జరిగినప్పుడు "హే రామ్!" అని అనండి. ఎవరైనా మరణించినప్పుడు "రామ్ నామ్ సత్య హై" (శ్రీరాముని నామమే పరమ సత్యం) అని స్మరించండి. భగవంతుని నామాన్ని స్మరించడంలో ఉన్న కష్టమేముంది? ఇందులో ఏమాత్రం కష్టం లేదు. కారులో కూర్చునే ముందు "ఓం నమో నారాయణ" అని అనుకోండి. కారు దిగే ముందు కూడా భగవంతుని నామాన్ని స్మరించి, ఆపై బయటకు రండి. ఇలా చేయడం ద్వారా, భగవన్నామ స్మరణ మీకు అలవాటుగా మారుతుంది, కదా? తద్వారా, మీ జీవిత చరమాంకంలో---అంటే మరణ సమయంలో, ప్రాణం శరీరాన్ని విడిచిపెట్టేటప్పుడు కూడా---మీకు సహజంగానే భగవన్నామ స్మరణ గుర్తుకు వస్తుంది. ఇది మిమ్మల్ని అత్యున్నత స్థితికి చేరుస్తుంది.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 07 | శనివారం | 14 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5



భారత యోగాకు అంతర్జాతీయ ఆదరణ

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణపై మోదీ హర్షం

సౌదీ అరేబియాలో యోగాకు క్రీడా కార్యకలాపంగా గుర్తింపు

ఆయుర్వేదానికి 28 దేశాల మద్దతు..

ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రధాని

మిగతా 4 లో

యోగా ప్రపంచానికి భారతదేశాన్ని అర్థం చేసుకునే మార్గంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఆదరణ పెరుగుతోందని, అనేక దేశాల్లో ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భారతదేశం గత 12 ఏళ్లుగా చేపట్టిన ప్రయత్నాల ఫలితంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్త వేడుకగా మారిందని తెలిపారు.

మోదీనా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు!

ఇందులోనే ఆధారాలన్నీ ఉన్నాయి

ఫోన్ ట్యాపింగ్ సంగతి మోదీకీ తెలుసు.. అందుకే చర్చకు రావడం లేదు

మోదీతో ముఖాముఖి బహిరంగ చర్చకు నేను సిద్ధం

నాతో చర్చ తర్వాత ఆయన ప్రధానిగా కొనసాగలేరు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు

04





తప్పుడు సమాచారంతో అడ్డు తగులుతున్నారు

అటు బీజేపీ.. ఇటు బీఆర్ఎస్ గుడ్డి వ్యతిరేకత

రాహుల్ ప్రధాని అవుతారనే భయం బీజేపీలో ఉంది

విదేశీ మీడియా ప్రతినిధులను విమానాశ్రయాల్లోనే అడ్డుకుంటున్నారు

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం

ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. భారత్ సమ్మిట్‌తోపాటు మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రయత్నాలకు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా సహకరిస్తోందని విమర్శించారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను విమానాశ్రయాల్లోనే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవన్‌లోని బోధి పెవిలియన్‌లో

మిగతా 2 లో



కృత్రిమమేధ పై విస్తృత చర్చలు

ప్రపంచ మేధోమథనంగా భారత్ సమ్మిట్

70 దేశాల నుంచి వెయ్యిమందికిపైగా ప్రతినిధుల హాజరు

ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధపై విస్తృత చర్చలు

తెలంగాణ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ పెట్టుబడులపైనా ప్రత్యేక భేటీలు

'ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్' ఇతివృత్తంతో అంతర్జాతీయ సదస్సు

ఏసీ బస్సుల్లోనూ స్త్రీలకు రాయితీ

ఉచిత ప్రయాణానికి తోడుగా మరింత వెసులుబాటు

నెలవారీ పాసుదారులకు టీజీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్

ప్రత్యేకంగా తొమ్మిది సదుపాయాలు రాయితీలతో

ప్రయాణికులకు ఊరట.. నేటి నుంచే అమలులోకి



మోదీతో రేవంత్ భేటీ

కరవు సాయం కోరనున్న ముఖ్యమంత్రి

వెంట ఢిల్లీకి వెళ్లనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రాజెక్టులకు పరిష్కారం కోరే అవకాశం

02



ఐఏఎఫ్ వింగ్ కమాండర్ పై అభియోగాలు

పాక్ నిఘా కార్యకర్తతో ఐఏఎఫ్ అధికారి బేరం

వాట్సాప్ చాట్‌లో కీలక సమాచారం లీక్

04

జనవరి 12 నుంచి ఏప్రిల్ 1 వరకు సంభాషణలు

ఐఏఎఫ్ వింగ్ కమాండర్‌పై అభియోగాలు

ఐదుగురు సహచర అధికారుల పరికరాల్లో స్పైవేర్

ఢిల్లీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు

ఎల్ నినో కంటే రేవంత్ ఎంతో ప్రమాదకారి

భూములమ్మితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతావు

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ వేలం తక్షణమే రద్దు చేయాలి

లేకుంటే వామపక్షాలతో కలిసి ప్రత్యక్ష పోరాటం

03

వేలంలో కొనుగోలు చేసినా.. అధికారంలోకి రాగానే వెనక్కి తీసుకుంటాం: హరీశ్‌రావు

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం నేతలు





ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

ట్రక్కును ఢీకొన్న కాలేజీ మినీ బస్సు

24 మంది మృతి.. 20 మందికి తీవ్ర గాయాలు

వివరాలు 4 లో

మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులే

బస్సుపై 12 ట్రాఫిక్ చలాన్లు పెండింగ్

అనంతపురం జిల్లా రాయదుర్గం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాజీరంగ జాతీయ పార్కు సమీపంలోని గొలాఘాట్ జిల్లా రంగాజన్ వద్ద ట్రక్కు, ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఏసీ బస్సుల్లోనూ స్త్రీలకు రాయితీ

ఉచిత ప్రయాణానికి తోడుగా మరింత వెసులుబాటు

ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీవ్) ప్రయాణికులకు భారీ శుభవార్త అందించింది. రోజువారీ బస్సు ప్రయాణాన్ని మరింత పొదుపు గా.. సులభంగా, సౌకర్యవంతం గా మార్చేందుకు తమ నెలవారీ సీజన్ టికెట్ పథకం కింద 9 అదనపు సౌకర్యాలు, ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ప్రధానంగా తెలంగాణ మహిళా ప్రయాణికులకు టీజీఎస్ ఆరీసీ అత్యంత శుభవార్త అందించింది. ఇప్పటికీ మహాలక్ష్మి పథకం కింద పల్లె వెలుగు, ఆర్డనరీ, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్నికల్పిస్తున్న సంస్థ.. తాజాగా ఏసీ బస్సుల్లోనూ రాయితీ ప్రకటించింది. నెలవారీ బన్పాస్ తీసుకునే మహిళలు ఇకపై 15 రోజుల ఛార్జీ చెల్లిస్తే.. నెలరోజుల పాటు ఏసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించింది. దీంతో ఏసీ బస్సుల్లో ప్రయాణించాలనుకునే మహిళలకు ఆర్థిక భారం తగ్గనుంది. సాధారణ బస్సులతోపాటు ఏసీ సర్వీసుల్లోనూ రాయితీ అందుబాటులోకి రావ్రడంతో మహిళా ప్రయాణికులకు మరింత వెసులుబాటు కలగనుంది. మరోవైపు.. బస్పాస్ వినియోగదారులను ప్రోత్సహిం చేందుకు టీజీఎస్ ఆర్టీసీ మరిన్ని ప్రయోజనాలను ప్రకటిం చింది. మొత్తం 9 రకాల రాయితీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అందువా టు ధరల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం జోపాటు బస్పిస్ వినియోగాన్ని పెంచడమే ఈ నిర్ణయాల వెనుక ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదరణ పొందుతున్న ఆర్టీసీ.. ప్రయాణం ద్వా తాజాగా ఏసీ బస్సుల్లో రాయితీలు, ఇతర పాస్ సదుపాయా లతో మరింత మందికి చేరువయ్యే ప్రయత్నం చేస్తోంది. ప్రకటించిన కొత్త ఆపర్లు శనివారం నుంచి అమల్లోక వస్తాయని సంస్థ స్పష్టం చేసింది. విద్యార్థులు, ఉద్యోగులు, నిర్యం బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు ఈ నిర్ణయం ఆర్థికంగా ఎంతో ఊరటనివ్వనుంది. తాజా నూతన నిర్ణయాల ప్రకారం, నెలవారీ సీజన్ టికెట్ల జారీకి ఇప్పటివరకు ఉన్న దూర పరిమితిని టీ జీఎస్ ఆర్టీసీ పూర్తిగా తొలగించింది. నిర్దేశించిన రూట్లలో ఛార్జీల నిబంధనలకు లోబడి, ప్రయాణికులు ఇకపై ఎలాంటి దూర పరిమితి లేకుండా నెలవారీ సీజన్ టికెట్లను పొందవచ్చు. పాస్ ధరలను మరింత తగ్గించే క్రమంలో టోల్ ప్లాజా ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 25 రోజులకు బదులుగా కేవలం 20 రోజులకు మాత్రమే లెక్కించనున్నారు. అంతేకాకుండా, సాధారణ ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ ఎంపికను అందించేందుకు డీలక్స్ నెలవారీ సీజన్ టికెట్లను టీజీఎస్ ఆర్టీసీ ప్రవేశపెడుతోంది. ఈ నూతన ఎస్లు ఇ-డీలక్స్ సర్వీసులలో ప్రయాణ'నికి కూడా చెల్లుబాటు అవుతాడు. ఇక నెలవారీ సీజన్ టికెట్ హోల్డర్లకు ప్రత్యేక ప్రయోజ నంగా హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ. కరీంనగర్ నగరాల్లో నడిచే అన్ని కేటగిరీల సిటీ బస్సు సర్వీమ లలో ఆదివారాల్లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించారు. అయితే, ఈ సౌకర్యం గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని పుష్పక్ ఎయిర్ పోర్ట్ లైనర్ సర్వీసులకు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలకు వర్తించదు. అదేవిధంగా ప్రయాణ సౌలభ్యం కోసం కాంచి ఎకెట్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనికింద ప్రతి ప్రయాణానికి అదనంగా రూ.20 చెల్లించి కాంక. ఎకెట్ తీసుకోవడం ద్వారా పల్లెవెలుగు మంత్లీ సీజన్ టికెట్ హోల్డర్లు... ఎక్స్ ప్రెస్, ఈ-ఎక్స్ప్రెస్ బస్సులలోనూ, అలాగే ఎక్స్ప్రెస్ ఎంఎసీ హోల్డర్లు.. హోల్డర్లు. డీలక్స్, ఈ-డీలక్స్ బస్సులలోనూ ప్రయాణించవచ్చు. అయితే పల్లెవెలుగు పాస్తాదారులకు డీలక్స్ లేదా ఈ-డీలక్స్ బస్సులలో అనుమతి ఉండదు. అదనంగా, తమకు నిర్దేశించిన రూట్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఇతర మార్గాల్లో ప్రయాణించే సీజన్ టికెట్ హోల్డ ర్లకు సూపర్ లగ్జరీ, అంతకంటే పైస్థాయి కేటగిరీ బస్సుల బేసిక్ ఎకెట్ ఛార్జీపై 10 శాతం ప్రత్యేక తగ్గింపు లభిస్తుంది. దీర్ఘకాలిక పాస్లు తీసుకునే వారికి ప్రోత్సాహకంగా, రెండు నెలల సీజన్ టికెట్ కొనుగోలు చేసే ప్రయాణికులకు ఎటు వంటి అదనపు రుసుము లేకుండా అదనంగా 5 రోజుల వ్యాలి డిటీని, మూడు నెలల సీజన్ టికెట్ తీసుకునే వారికి అదనంగా 10 రోజుల వ్యాలిడిటీని సంస్థ కల్పిస్తోంది.

మహిళా ప్రయాణికులకు సీజన్ టికెట్ ప్రోత్సహించేలా...

అన్నింటి కంటే ముఖ్యంగా మహిళా ప్రయాణికులలో సీజన్ టికెట్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీని ప్రవేశపెట్టింది. దీని ఉంద టోల్ వాక్షలతోసహా సీజన్ టికెట్ ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 20 రోజులకు బదు లుగా కేవలం 15 రోజులకు మాత్రమే లెక్కించనుం డటంతో మహిళలకు భారీగా డబ్బు ఆదాల నుంది. టీబీఎస్ ఆర్టీసీతో ప్రయాణించండి- మరింత కదా చేయండి అనే నినాదంతో శనివారం నుంచి అమలులోక తీసుకొచ్చిన ఈ నూతన సౌకర్యాలను విద్యార్థులు, ఉద్యోగులు, నిత్య ప్రయాణికులపాలందరు గరిష్టంగా సద్వినియోగం చేసుకో కోవాలని సంస్థ కోరుతోంది.

ఆటో కార్మికులకు సొంతింటి భరోసా

రూ.220 కోట్లతో నాలుగు ప్రాంతాల్లో 2 వేల ప్లాట్లు

'ఆటో నగర్ కాలనీ' ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆటోరిక్షా కార్మికుల కోసం హైదరాబాద్లో మొదటి దశలో రూ.220 కోట్ల అంచనా వ్యయంతో 2 వేల ప్లాట్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తెలంగా ణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో "ఆటో నగర్ కాలనీ' పేరుతో చేపట్టే ప్రత్యేక గృహ నిర్మాణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమో దం తెలిపిందని శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. క్యూర్ పరిధిలోని బండ్లగూడ, గంధంగూడ, పేట్బషీ రాబాద్, జల్పల్లి, లక్ష్మిగూడ ప్రాంతాల్లో మొత్తం 2 వేల ప్లాట్లు నిర్మించనున్నట్లు పేర్కొ న్నాడు. ప్రజలకు నిరంతరం రవాణా సేవలందిస్తున్న ఆటో కార్మికుల కుటు బాలకు శాశ్వత నివాస భద్రత కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సహాయం, అర్హత ప్రమాణాలకు ఇప్పటికే అమల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు-టవర్స్ పథక నిబంధనలే వర్తిస్తాయని స్పష్టం చేశారు. అర్హులైన ఆటో కార్మికులకు పారదర్శకంగా ప్లాట్లు కేటాయిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థలాల లభ్యత, సాంకేతిక, భౌగోళిక అనుకూలతలను పరిశీలించి సమగ్ర ప్రాజెక్టు నివేదికతోపాటు ఆర్థిక ప్రతిపాదనలు సమర్పించాలని హౌసింగ్ బోర్డు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

యాసంగి ముందే నీటి లభ్యతపై శాస్త్రీయ అంచనా

వాటర్షెడ్ల వారీగా నివేదికల రూపకల్పన

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్సినోతో రానున్న నెలల్లో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సమగ్రకార్యాచరణ ప్రణాళికను ప్ర భుత్వం సిద్ధం చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి చెప్పారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంపొందించడం, నీరు తోడటంనియంత్రించడం, అందుబాటులో ఉన్న జలవనరులను సుస్థిరంగా వినియోగించుకోవడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలని తెలిపారు. తక్కువ నీటిని వినియోగించి ఎక్కువ పంటలు పండిస్తున్న ఇజ్రాయిల్ విధానం అమల్లోకి తీసుకువచ్చేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పాడి పరిశ్రమ భివృద్ధి, పశుసంవర్ధక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉన్నతాధికారులు, నిపుణులతో ఉత్తమ కుమార్ రెడ్డి భూగర్భ జలాల పరిస్థితిని సమీక్షించారు. రాష్ట్రంలో భూగర్భ జలాల స్థితిగతులపై సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల అంచనా కమిటీ (జీఈస్) నమూానాను ఉ పయోగించే వర్షపాత గకాంకాలను భూగర్భ జల నిల్వలతో పోల్చి తక్షణమే అంచనా వేయాలని సూచించారు.

తప్పుడు సమాచారంతో అడ్డు తగులుతున్నారు



మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వారిపై దేశద్రోహులనే ముద్ర వేస్తున్నారని ఆరోపించారు. భారత్ సమ్మిట్ దేశానికి వ్యతిరేకంగా జరుగుతోందంటూ కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ ఏం చేసినా సరైనదేనని, కాంగ్రెస్ ఏం చేసినా తప్పేనన్నట్లుగా బీజేపీ నేతల వైఖరి ఉందన్నారు. గతంలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేదని, మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వ్యాఖ్యానించారు.

పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అనుకూల వాతావరణం, వ్యాపార అవకాశాలను ప్రపంచ దేశాలకు వివరించేందుకే భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్కు మరిన్ని పెట్టుబడులు తీసుకురావడానికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. మూడు రోజులపాటు నిర్వహించే భారత్ సమ్మిట్కు 70 దేశాలకు చెందిన సుమారు వెయ్యి మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకాకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. సమ్మిట్కు ఆహ్వానించిన కొందరి వీసాలను చివరి నిమిషంలో రద్దు చేస్తున్నారని, మరికొందరు ప్రతినిధులు విమానాశ్రయాలకు చేరుకున్న తర్వాత తిరిగి వెళ్లిపోవాల్సి వచ్చిందని తెలిపారు. వివిధ హోదాల్లో ఉన్న వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులనే ఈ సదస్సుకు ఆహ్వానించామని స్పష్టం చేశారు. బీజేపీ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ సమ్మిట్కు వచ్చే వారిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బీజేపీ వైఖరిని దేశ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ సమ్మిట్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని, ఈ రెండు పార్టీలు ఒకే విధమైన వైఖరితో మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్రెడ్డి, రాంచందర్రావు, కేసీఆర్ భారత్ సమ్మిట్ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా రెండు పార్టీలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసికట్టుగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని విమర్శించారు. పలు దేశాల వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొనే భారత్ సమ్మిట్ను యాంటీ నేషనల్ సమ్మిట్గా ఎలా అభివర్ణిస్తారని ప్రశ్నించారు. కిషన్రెడ్డి, రాంచందర్రావు చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణకు తీరని నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు.

రాహుల్ రాకతో బీజేపీలో భయం

భారత్ సమ్మిట్ చివరి రోజైన శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ పాల్గొంటారని సీఎం తెలిపారు. గిగ్ వర్కర్లతో ఆయన సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. రాహుల్గాంధీ అంటే బీజేపీకి భయమని, అందుకే ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తోందని విమర్శించారు. రాహుల్గాంధీని మళ్లీ పరిచయం చేయాల్సిన అవసరం లేదని, ఆయన సామర్థ్యం ఏమిటో దేశ ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ నేతలు గందరగోళ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. 140 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ ఆత్మను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

మోదీకి సబ్ సర్వెంట్ కిషన్రెడ్డి

కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర సమస్యలను, ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రయోజనాల కంటే గుజరాత్ రాష్ట్ర ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. కిషన్రెడ్డి మాత్రం మోదీకి సబ్ సర్వెంట్లా వ్యవహరిస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నీటి సమస్యలపై ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరిస్తోందని చెప్పారు. ఎల్నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ముందుగానే హెచ్చరిస్తున్నామని తెలిపారు. కేసీఆర్లా తాము 80 వేల పుస్తకాలు చదవలేదని వ్యాఖ్యానించారు. నీటి సమస్యపై బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ ఏఐ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ సదస్సులు నిర్వహించవచ్చని, ఇతర దేశాలకు వెళ్లవచ్చని, చైనాతో సంబంధాలు సరిగా లేవని చెబుతూనే ఆ దేశ అధ్యక్షుడిని ఆహ్వానించవచ్చని అన్నారు. అలాంటప్పుడు రాహుల్గాంధీ ప్రజాస్వామ్యయుతమైన కార్యక్రమంలో పాల్గొనడాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. సమావేశంలో ఏఐసీసీ విదేశీ వ్యవహారాల విభాగం చైర్మన్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ కూడా పాల్గొన్నారు.

పిలవని పేరంటానికి వెళ్లిన మోదీ!

రాహుల్గాంధీ ఏ కార్యక్రమం చేపట్టినా వ్యతిరేకించడమే ప్రధాని మోదీ పనిగా పెట్టుకున్నారని రేవంత్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్గాంధీ హైదరాబాద్కు వచ్చి విదేశీ ప్రతినిధులతో సమావేశమైతే తప్పేమిటని ప్రశ్నించారు. ఆయన దేశ ప్రతిపక్ష నేతగా, కేబినెట్ హోదా కలిగిన నాయకుడిగా ఉన్నారని గుర్తుచేశారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇంట్లో జరిగిన వేడుకకు ప్రధాని మోదీ పిలవని పేరంటానికి వెళ్లినట్లుగా వెళ్లవచ్చని, కానీ రాహుల్గాంధీ హైదరాబాద్కు వస్తే తప్పా అని ప్రశ్నించారు. ఢిల్లీలో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరైనప్పుడు తప్పుబట్టని బీజేపీ నేతలు, ఇప్పుడు రాహుల్గాంధీ రాకను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి రాహుల్గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారనే భయం బీజేపీలో ఉందని వ్యాఖ్యానించారు.

బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యం

హైదరాబాద్ : ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, సమాన అవకాశాలు కల్పిస్తూ వారి కలలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని బాలబాలికలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బాలల పట్ల నెహ్రూకు ఉన్న అపారమైన ప్రేమ, వారి భవిష్యత్తుపై ఆయనకున్న దూరదృష్టి, విద్యాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాలలే దేశ సంపదని, వారే భావి భారత పౌరులన్న నెహ్రూ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. పిల్లల కలలను సాకారం చేయడం, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేర్కొన్నారు.

నా ఫోన్ ఎవరైనా వినొచ్చు

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చివరి దశకు వచ్చిందని, ఎన్నో సంచలన విషయాలున్నాయని.. త్వరలోనే అవి బయటకొస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్రం తన ఫోన్ ట్యాప్ చేసుకున్నా వచ్చిన ఇబ్బందేం లేదన్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణల నేప థ్యంలో మీ ఫోన్ కూడా ట్యాప్ అవుతోందా? అని మీడియా ప్రతి నిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవం రెడ్డి స్పందిస్తూ తన ఫోన్ ట్యాపింగ్ చేసినా తనకు ఎల ంటి ఇబ్బంది లేదని, తన ఫోన్లో ఏదైనా వినొచ్చని వ్యాఖ్యానించారు.

మోదీతో రేవంత్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈ నెల 15న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. హైదరాబాద్లో నిర్వహించనున్న ఖేలో ఇండియా క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానిని ఆహ్వానించేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి కూడా ముఖ్యమంత్రితో కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రధాని మోదీని కోరడంతోపాటు, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి, కేంద్రం జోక్యంతో పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం.

తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సమ్మతి కోరే అవకాశం

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సమ్మతి ఇప్పించాలని సీఎం కోరనున్నారు. ఈ ప్రాజెక్టుకు త్వరితగతిన అవసరమైన అనుమతులు ఇప్పించడంతోపాటు, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన, సత్వర సాగునీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ) కింద ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేయనున్నారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించడంతోపాటు, ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) పొందేందుకు కేంద్రం సహకరించాలని ప్రధానిని కోరనున్నట్లు సమాచారం. గోదావరి-కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ పరిధిలోని ఇచ్చంపల్లి వద్ద గోదావరిపై బ్యారేజీ నిర్మించి, అక్కడి నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను కూడా సీఎం ప్రస్తావించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తరలించే నీటిలో 50 శాతం వాటాను తెలంగాణకు కేటాయించాలని కోరనున్నట్లు తెలిసింది. సీతమ్మసాగర్ బ్యారేజీ, డిండి, పాలమూరు-రంగారెడ్డి తదితర సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన పర్యావరణ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇతర సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించే అవకాశం ఉంది.

ప్రాజెక్టుల రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రతిపాదన

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మరో కీలక ప్రతిపాదనను కూడా ప్రధాని ముందుంచనున్నట్లు సమాచారం. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతోపాటు సీతారామ, ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం తీసుకున్న రుణాలను పునర్వ్యవస్థీకరించాలని కోరనున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు ఎల్నినో ప్రభావంతో కరవు పరిస్థితులు, మరోవైపు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా సీఎం రేవంత్రెడ్డి ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేయనున్నారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి ఎలాంటి హామీలు ఇస్తారన్నది ఇప్పుడు రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా

దేశంలోనే తొలిసారిగా సార్వత్రిక బీమా పథకం

కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా వర్తింపు

19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రారంభం

కుటుంబంలో ఉపాధి పొందే ఒకరికి బీమా రక్షణ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజా దీవెన, హైదరాబాద్ :కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పేరుతో అమలు చేయనున్న ఈ పథకం ద్వారా దేశంలోనే ప్రతి కుటుంబానికి సార్వత్రిక జీవిత బీమా కల్పిస్తున్న తొలి. ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలవబోతోందని ఆయన పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఈ పథకం నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ పథ కాన్ని అమలు చేయనున్నట్లు భట్టి విక్రమార్క వివ రిం చారు. గతంలో రాష్ట్రంలో అములైన బీమా పథకాలు కొన్ని నిర్దిష్ట శాఖలు, వర్గాలకే పరిమిత మయ్యాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా మాత్రం ప్రతికుటు ంబానికి వర్తించేలా రూపొందం చామని పేర్కొ న్నారు. కుటుంబంలో జపాధి పొందుతున్న వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండటమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు.శుక్రవారం హైదరాబాద్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్స రెన్స్లో ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు పథకం అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 19 నుంచి రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో ఏక కాలంలో లబ్దిదారుల నమోదు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్నీ గుర్తించి సంతృప్త స్థాయిలో నమోదు ప్రక్రియ పూర్తి వేయాలని స్పష్టం చేశారు. ఈ పథకంలో కుటుంబాలకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పిస్తున్నట్లు భట్టి విక్రమార్కతెలిపారు. ప్రతి కుటుంబంలో ఉపాధి పొందుతున్న ఒక వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా వర్తిస్తుందని, ఒక కుటుంబంలో పలువురు ఉపాధి పొందు తున్నట్లయితే వారిలో ఎవరికి చీమా కల్పించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చని చెప్పారు.

అంతేకాకుండా ఒకరిని లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని, భీమా మొత్తాన్ని నామినీలకు ఏ నిష్పత్తిలో పంపిణీ చేయా అన్నది కూడా కుటుంబ సభ్యులే నిర్ణయిం చుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. లబ్ధిద రుల నమోదు ప్రక్రియబో అధికారులు అత్యం త అప్రమత్తంగా వ్యవహరించాలని భట్టి విక్రమార్క సూచించారు. బీమా పొందే వ్యక్తి పేరు. నామినీల వివరాలు సహా అన్ని అంశాలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన వివరాలను కుటుంబ సభ్యులకు చదివి వినిపించిన తర్వాతే వారి సంతకాలు తీసుకోవా లని, అన్ని వివం లపై వార్ అంగీకారాన్ని నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. పథకంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ నెల 17, 18 తేదీల్లో గ్రామాల్లో అముక్కు ద్వారా ప్రచారం నిర్వహించాలని భట్టి చిక్రమార్క అధికారులను ఆదేశించారు.

కృత్రిమమేధపై విస్తృత చర్చలు

ప్రపంచ మేధోమథనంగా భారత్ సమ్మిట్
70 దేశాల నుంచి వెయ్యిమందికి పైగా ప్రతినిధుల హాజరు
ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధపై విస్తృత చర్చలు
తెలంగాణ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ పెట్టుబడులపైనా ప్రత్యేక భేటీలు
'ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్' ఇతివృత్తంతో అంతర్జాతీయ సదస్సు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రపంచ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు.. ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు.. కృత్రిమ మేధతో మారిపోతున్న ఆర్థిక, సామాజిక రంగాలు.. వాతావరణ మార్పులు.. అంతర్జాతీయ సంబంధాలు.. సమకాలీన ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చించేందుకు హైదరాబాద్ వేదికగా మారింది. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత భారత్ సమ్మిట్--2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), హైటెక్స్ వేదికలుగా రెండు రోజులపాటు జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు 70 దేశాల నుంచి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. వివిధ దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, విధాన రూపకర్తలు, మేధావులు, ఆర్థికవేత్తలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పరిశోధకులు ఒకే వేదికపైకి వచ్చి ప్రపంచ భవిష్యత్తుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్' (కొత్త ప్రపంచ నిర్మాణం) ప్రధాన ఇతివృత్తంగా ఈ సదస్సు కొనసాగుతోంది. గతంలో ఆఫ్రో--ఆసియా దేశాల ఐక్యత, అలీనోద్యమం ద్వారా ప్రపంచ రాజకీయాల్లో భారత్ పోషించిన పాత్రను ప్రస్తుత పరిస్థితులకు అన్వయిస్తూ, కొత్త అంతర్జాతీయ సహకారానికి మార్గాలను అన్వేషించడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రపంచ రాజకీయాలపై సల్మాన్ ఖుర్షీద్ ప్రసంగం

సమ్మిట్‌లో కీలకమైన ప్లీనరీ సమావేశం 'నావిగేటింగ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్: ఏ వ్యూ ఫ్రమ్ ఇండియా' పేరుతో జరిగింది. మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ప్రపంచ రాజకీయ పరిణామాలు, భారత్ అనుసరించాల్సిన వ్యూహాత్మక దిశపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిథరూర్, సచిన్ పైలట్, గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీ, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనేత్, గురుదీప్ సింగ్ సప్పల్ తదితరులు వివిధ అంతర్జాతీయ చర్చాగోష్ఠుల్లో పాల్గొన్నారు.

ఏఐ నుంచి వాతావరణ మార్పుల దాకా..

శుక్రవారం జరిగిన అంతర్జాతీయ చర్చల్లో కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, కొత్త ప్రపంచ ఆర్థిక క్రమం, యువత రాజకీయ భవిష్యత్తు, దక్షిణ దేశాల సహకారం, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ సంస్థల సంస్కరణలు, లింగ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య జవాబుదారీతనం, అంతర్జాతీయ మీడియా భవిష్యత్తు వంటి అంశాలు ప్రధానంగా నిలిచాయి. కృత్రిమ మేధ విస్తరణతో ప్రపంచ ఉపాధి రంగంలో వస్తున్న మార్పులు, సాంకేతికతపై కొన్ని పెద్ద సంస్థల ఆధిపత్యం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అసమానతలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సాంకేతిక అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందేలా ఎలాంటి విధానాలు అవసరమనే అంశానికి ప్రాధాన్యం ఇచ్చారు.

తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక వేదిక

అంతర్జాతీయ రాజకీయ చర్చలతోపాటు తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రపంచానికి పరిచయం చేసేందుకు 'తెలంగాణ రైజింగ్' పేరుతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ఫ్యూచర్ సిటీ, పట్టణీకరణ, ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, సంక్షేమ పథకాలు, సహకార సమాఖ్య విధానం, సంస్కృతి, యువత, క్రీడలు, ఎన్నికల సమగ్రత వంటి అంశాలను ఈ సమావేశాల్లో చర్చిస్తున్నారు.

నేటి చర్చల్లో మరిన్ని కీలక అంశాలు

శనివారం జరిగే సమావేశాల్లో సహకార సమాఖ్య విధానం, ఎన్నికల సమగ్రత, మీడియా భవిష్యత్తు, ప్రపంచ శాంతి, తెలంగాణ సంస్కృతి, యువత--రాజకీయాలు వంటి అంశాలపై చర్చలు కొనసాగనున్నాయి. అంతర్జాతీయ సంస్థల సంస్కరణలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు, సామాజిక అసమానతలను తగ్గించేందుకు చేపట్టాల్సిన విధానాలపైనా ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అంతర్జాతీయ ప్రతినిధులకు వివరించే సమావేశాలు కూడా కొనసాగనున్నాయి.

రాహుల్‌కు తెలంగాణ అండగా ఉంటుంది!

భారత్ సమ్మిట్‌ను వ్యతిరేకిస్తే ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్లే
ప్రగతిశీల భావాలు, సామాజిక న్యాయంపై చర్చలే సమ్మిట్ లక్ష్యం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ప్రజా దీవెన, హైదరాబాద్ : భారత్ సమ్మిట్‌ను వ్యతిరేకించడం అంటే ప్రజాస్వామ్య, ప్రగతిశీల భావాలను వ్యతిరేకించడమేనని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యం, ఉదారవాదం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి మౌలిక విలువల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌పై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. తమ పోరాటం అధికారం కోసం కాదని, సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూర్చే సంస్కరణలు, విధానాల అమలు కోసమేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రెండు రోజులపాటు జరుగుతున్న భారత్ సమ్మిట్ 2.0కు శుక్రవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు సమ్మిట్‌కు హాజరయ్యారని తెలిపారు. వివిధ దేశాలకు చెందిన విధాన రూపకర్తలు, నాయకులు, మేధావులు, ప్రొఫెసర్లు, ఆలోచనాపరులు ఇందులో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక న్యాయంపై అంతర్జాతీయ స్థాయి చర్చలకు హైదరాబాద్ వేదిక కావడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌ను బీజేపీ వ్యతిరేకించడంలోని ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, ఉదారవాదం, న్యాయం, సమానత్వం వంటి సిద్ధాంతాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందా అని నిలదీశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణపై చర్చించేందుకు ప్రపంచ దేశాల నాయకులు హైదరాబాద్‌కు వస్తుంటే, కొందరు తమ ఉనికిని చాటుకునేందుకు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఉన్నతమైన నైతిక, రాజకీయ విలువలతో ముందుకు సాగుతున్నారని భట్టి విక్రమార్క అన్నారు. దేశ భవిష్యత్తుపై ఆయనకు స్పష్టమైన దార్శనికత ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ ఐక్యత, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తెలంగాణ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడుతున్నందునే ఆయనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని వ్యాఖ్యానించారు. మల్లికార్జున ఖర్గే వంటి నాయకులను ఆహ్వానించలేదంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఇలాంటి విషయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడటం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు. ప్రజల ప్రయోజనాలే రాజకీయ విధానాలకు ప్రాతిపదిక కావాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాన్యుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలు, ప్రజలకు మేలు చేసే విధానాల రూపకల్పనతోపాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఎల్ నినో కంటే రేవంత్ ఎంతో ప్రమాదకారి

భూములమ్మితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతావు
కూకట్‌పల్లి ట్రక్ పార్క్ వేలం తక్షణమే రద్దు చేయాలి
లేకుంటే వామపక్షాలతో కలిసి ప్రత్యక్ష పోరాటం
వేలంలో కొనుగోలు చేసినా.. అధికారంలోకి రాగానే వెనక్కి తీసుకుంటాం: హరీశ్‌రావు
కూకట్‌పల్లి ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం నేతలు



ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ ప్రజల జీవితాలను విధ్వంసం చేయడానికి తుఫాన్లు, సునామీలు, భూకంపాలు అవసరం లేదని, ఎల్‌నినో కరువు కంటే రేవంత్‌రెడ్డి పాలనే ప్రమాదకరంగా మారిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ఇప్పటికే తెలంగాణ ద్రోహిగా ముద్రపడిన రేవంత్‌రెడ్డి.. ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూములను విక్రయించడం ద్వారా చరిత్రలో రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు. కూకట్‌పల్లి--మూసాపేట ట్రక్ పార్క్ స్థలాన్ని ఈ నెల 27న వేలం వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ, సీపీఎం నేతలతో కలిసి హరీశ్‌రావు శుక్రవారం ఆ స్థలాన్ని పరిశీలించారు. ట్రక్ పార్క్ వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. స్థానికులు, లారీ డ్రైవర్లు, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'తిక్కలోడు తిరునాళ్లకు పోతే ఎక్కా దిగ సరిపోయిందన్నట్లు.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు ఆయన భూముల చుట్టూ తిరుగుతున్నారు' అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుని ఎక్కడెక్కడి భూములను అమ్మేద్దామనే ఆలోచనతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రూ.28 వేల కోట్ల విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించిందని, మరో లక్ష కోట్ల రూపాయల విలువైన భూములను అమ్మేందుకు సిద్ధమవుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. అందులో భాగంగానే ఈ నెల 27న ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించేందుకు హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసిందని విమర్శించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ఈ వేలంలో భూములు కొనుగోలు చేసినా వాటిపై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని స్పష్టం చేశారు. కొనుగోలుదారులు వేలంలో పాల్గొనవద్దని హెచ్చరించారు. హెచ్ఎండీఏ అధికారులు న్యాయస్థానాల్లో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వేలాన్ని అడ్డుకునేందుకు సీపీఐ, సీపీఎంలతో కలిసి ప్రత్యక్ష పోరాటంతో పాటు న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు. తక్షణమే వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ భూములను గతంలో ఇచ్చిన పేద రైతులకైనా తిరిగి ఇవ్వాలని, లేకపోతే ఆసుపత్రి, పార్కు, విద్యాసంస్థలను నిర్మించాలని కోరారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గజం భూమి కూడా అమ్మలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. పైగా హెచ్ఎండీఏ నర్సరీ, ఆర్టీఓ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల నిర్మాణాలకు స్థలాలు కేటాయించామని తెలిపారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి భూముల అమ్మకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను విక్రయించేందుకు ప్రయత్నించగా, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం కలిసి పోరాడి అడ్డుకున్నాయని గుర్తుచేశారు.

బొందల గడ్డను కూడా వదలడం లేదు

ప్రభుత్వ భూములను అమ్మేస్తే భవిష్యత్తులో ఆసుపత్రులు, పాఠశాలలు, శ్మశానవాటికలకు కూడా స్థలాలు మిగలవని గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు అంగుళం భూమి కూడా అమ్మబోమని చెప్పి, ఇప్పుడు చిన్నచిన్న స్థలాలను సైతం వేలం వేస్తున్నారని విమర్శించారు. 'బొందల గడ్డలకు కూడా స్థలం ఉండదన్న వ్యక్తి.. నేడు కూకట్‌పల్లి శ్మశానవాటిక స్థలాన్ని చదును చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. హిల్ట్ పేరుతో బాబానగర్, జీడిమెట్ల, అజామాబాద్ ప్రాంతాల్లోని 9,900 ఎకరాల పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సమస్యలు, రైతుల ఇబ్బందులు వంటి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ కార్యక్రమాలు, గ్లోబల్ సమ్మిట్‌ల పేరుతో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని విమర్శించారు. ఎల్‌నినో కరువు ఒక ఏడాదికే పరిమితమవుతుందని, కానీ రేవంత్‌రెడ్డి ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. హైడ్రా, 22-ఏ కారణంగా ఇప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగడం లేదని అన్నారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాలు, హెచ్ఎండీఏకు చెందిన 800 ఎకరాల భూములను ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టి రూ.20 వేల కోట్ల రుణం తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బ్రోకర్‌కు రూ.300 కోట్ల కమీషన్ చెల్లించినట్లు కూడా ఆరోపించారు. మియాపూర్‌లోని 400 ఎకరాలు, కూకట్‌పల్లిలోని 150 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సైతం విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావుతో పాటు సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

భాగ్యనగరం సిపిగా భగవత్

సజ్జనార్, సీవీ ఆనంద్‌లకు అభినందనలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్ (సీపీ)గా మహేష్ భగవత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అనుభవజ్ఞులైన అధికారులతో కలిసి సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో పనిచేసిన సుదీర్ఘ అనుభవం తనకు ఉందని మహేష్ భగవత్ పేర్కొన్నారు. 2004లో సౌత్‌జోన్ డీసీపీగా, 2010లో జాయింట్ సీపీ (అడ్మిన్)గా, అనంతరం జాయింట్ సీపీ (స్పెషల్ బ్రాంచ్)గా బాధ్యతలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి నగరంలో వివిధ హోదాల్లో సేవలందించానని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్ ఏర్పాటుతో నగర పోలీస్ కమిషనరేట్ పరిధి విస్తరించిందని, కొత్త జోన్లు కూడా ఏర్పాటయ్యాయని తెలిపారు. పెరిగిన నగర విస్తీర్ణం, జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

మహిళా భద్రతకు పెద్దపీట

నగరంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని మహేష్ భగవత్ వెల్లడించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించి ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణ, ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు.

భూ అక్రమాలపై ఉక్కుపాదం

నగరంలో భూముల విలువలు విపరీతంగా పెరగడంతో భూ వివాదాలు, పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు పెరుగుతున్నాయని మహేష్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. బతికి ఉన్న వ్యక్తులకు సైతం మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, అక్రమంగా భూముల రిజిస్ట్రేషన్లు చేస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ అక్రమాలకు పాల్పడే ముఠాలతోపాటు అంతర్రాష్ట్ర నేరగాళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని, పెండింగ్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తును పకడ్బందీగా నిర్వహిస్తామని చెప్పారు. గతంలో పోలీస్ కమిషనర్లుగా పనిచేసిన అధికారులు అమలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని వెల్లడించారు. గతంలో నగర పోలీస్ కమిషనర్లుగా పనిచేసిన సీవీ ఆనంద్, సజ్జనార్‌లను ఈ సందర్భంగా అభినందించారు. వారు ప్రారంభించిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ నగర ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తామని మహేష్ భగవత్ తెలిపారు.

అది దేశ వ్యతిరేక శక్తుల కలయిక వేదిక

భారత్ సమ్మిట్పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజం

ప్రజా దీవెన, హైదరాబాద్ : భారత ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు విదేశీ శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కాంగ్రెస్ పార్టీ రాజకీయ సిద్ధాంతాలకు అంతర్జా తీయ ప్రచారం కల్పించేం దుకే రాష్ట్ర ప్రభుత్వం భారర్ సమ్మిట్ నిర్వహిస్తోందని ఆయన విమర్శిం చారు. భారత్ సమ్మిట్లో పాల్గొం బున్న 70 దేశాల ప్రతినిధుల్లో మెజారిటీ భారత విధానాలను వ్యతిరేకించేవారేనని, దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించే ఇలాంటి సమావేశాల వల్ల తెలంగాణకు ఒరిగేదేమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్ సమ్మిట్ నిర్వహణకు మొత్తం ఎంత ఖర్చు చేస్తున్నారు? అందులో ప్రభుత్వ ఖజానా" నుంచి ఎంత వెచ్చిస్తున్నారు... సమావేశంలో చర్చించబోయే అంశాలు భారత విదేశాంగ విదానానికి అనుగుణంగా ఉన్నాయా... దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాలపై విదేశీ ప్రతినిధులతో చర్చించే అవకారం కాంగ్రెస్ పార్టీకి ఎవరిచ్చారని ఆ హులాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బండి సంజయ నిలదీశారు. రాష్ట్రానికి కావాల్సింది అంతర్జాతీయ సమావేశాల ప్రచారం కాదని, ఉద్యోగాలు, ఉపాధి, సాగునీరు, రైతులకు ఔకోసా, యువతకు మెరుగైన భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ రాజీయ ప్రయోజనాల కోసం ప్రజాధనంతో అంతర్జాతీయ వేదికలు ఏర్పాటు చేయడం సమంజసం కాదని కేంద్ర మంత్రి జండి సంజయ్ విమర్శించారు.

రూ.వంద కోట్ల ప్రజాధనంతో రాహుల్ ఆర్బాటం

రాష్ట్రంలో సమస్యలు పట్టించుకోని మీకు తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు ఎక్కడిది? : ఎక్స్‌లో కేటీఆర్ ధ్వజం

ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇన్నాళ్లూ మౌనం వహించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇప్పుడు రూ. 100 కోట్ల ప్రజాధనంతో ప్రచార ఆర్భాటానికి రాష్ట్రానికి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించని ఆయనకు, ఇప్పుడు తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగాల కోసం ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడులు జరిగినప్పుడు, లగచర్లలో భూముల కోసం పోరాడిన గిరిజన మహిళలపై వేధింపులు జరిగినప్పుడు రాహుల్ ఎక్కడున్నారని కేటీఆర్ నిలదీశారు. హైడ్రా కూల్చివేతలతో పేదల ఇళ్లు నేలమట్టమైనా, కంచ గచ్చిబౌలి హెచ్సీయూ భూముల్లో చెట్ల నరికివేత, జీవవైవిధ్య విధ్వంసం జరిగినా ఎందుకు స్పందించలేదన్నారు. బీఆర్ఎస్కు చెందిన పది మంది ఎమ్మెల్యేల ఫిరాయిం పులు, అసెంబ్లీ ఎదుట మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనలు, రైతులు, నేత కార్మికుల ఆత్మహత్యలు, జర్నలిస్టుల అరెసులపైనా రాహుల్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలే అవినీతిపై బహిరంగంగా మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఇన్ని సమస్యలు పేరుకుపోతున్నా పట్టించు కోని రాహుల్ గాంధీ.. ఇప్పుడు రూ. 100 కోట్ల ప్రజాధనంతో ప్రచార కార్యక్రమం నిర్వహించేందుకు రావడం ఏమిటని కేటీఆర్ నిలదీశారు.

ఇది అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

హరీష్ రావు అవినీతిపై విచారణ చేసే దమ్ముందా?

సిద్దిపేట జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ భవనానికి శంకుస్థాపన చేసిన కల్వకుంట్ల కవిత

ప్రజా దీవెన, సిద్దిపేట : సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై చేసిన అవినీతి ఆరోపణలపై సీఎం విచారణ ఎందుకు చేయడంలేదని తెలంగాణ రక్షణ సమితి అధినేత్రి కవిత ప్రశ్నించారు. సిద్దిపేట జిల్ల కేంద్రంలోని అమరవీరుల స్థూపం సమీపంలో శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయ భవ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏకార్ణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. ఈనెల 19న సిద్దిపేటకు వస్తున్న సీఎంకు హరీష్ రావు అతినీతిపై ప్రకటించే దమ్ముందా అని సవాల్ చేశారు.. ఈ విషయంలో సీఎం పట్టించుకోకుంటే ప్రజాక్షేత్రంలో కొట్లాడుతామని హెచ్చరించారు. హరీష్ రావు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆసుపత్రులకు పాల సరఫరా చేయించి రూ.2000 కోట్ల పాల వ్యాపారం చేశారని, నిమ్స్ ఆసుపత్రిలో జరిగిన రూ. 100 కోట్ల కుంభ కోణంలో హరీష్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. కోట్ల ఎన్నికల సందర్భం గా హరీష్ రావు సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు ఎలా పెరిగాయో వివరించాలని డిమాండ్ చేశారు. రంగనాయ కసాగర్ ప్రాజెక్టు భూమి సేకరణ పేరిట ఆరు లక్షల రూపాయల చొప్పున 14 ఎకరాల భూమి సేకరించి పామ్ హౌస్ కట్టుకున్న హరీష్ రావు అక్రమానికి పాల్పడ్డ సంఘటనపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

భారత యోగాకు అంతర్జాతీయ ఆదరణ

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణపై మోదీ హర్షం
సౌదీ అరేబియాలో యోగాకు క్రీడా కార్యకలాపంగా గుర్తింపు
ఆయుర్వేదానికి 28 దేశాల మద్దతు
ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రధాని



బెంగళూరు: యోగా ప్రపంచానికి భారతదేశాన్ని అర్థం చేసుకునే మార్గంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఆదరణ పెరుగుతోందని, అనేక దేశాల్లో ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భారతదేశం గత 12 ఏళ్లుగా చేపట్టిన ప్రయత్నాల ఫలితంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్త వేడుకగా మారిందని తెలిపారు. బెంగళూరులోని స్వామి వివేకానంద యోగా అనుసంధాన సంస్థ (ఎస్-వ్యాస) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విదేశీ పర్యటనల్లో ప్రపంచ దేశాల నేతలతో సమావేశమైనప్పుడు యోగా అంశం తరచూ చర్చకు వస్తోందని చెప్పారు. పలువురు ప్రపంచ నేతల కుటుంబ సభ్యులు సైతం యోగాను అభ్యసిస్తున్నారని వెల్లడించారు. ఖతార్ రాజకుటుంబ సభ్యులతో పాటు పలువురు విదేశీయులు యోగాపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. సౌదీ అరేబియా యోగాను క్రీడా కార్యకలాపంగా గుర్తించడంతో పాటు భారత ఆయుష్ మంత్రిత్వ శాఖతో ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి కూడా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందని తెలిపారు. వివిధ దేశాల్లో 150కి పైగా ఆయుర్వేద శిక్షణ కోర్సులకు గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఆయుర్వేద రంగంలో పరస్పర సహకారం కోసం భారత్ ఇప్పటికే 28 దేశాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని చెప్పారు. యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, ఆధునిక వైద్యశాస్త్రాన్ని సమన్వయం చేస్తూ సమగ్ర ఆరోగ్య విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ పరిపాలనా భవనానికి డిజిటల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కేరళలోని తిరువనంతపురంలో ఎస్-వ్యాస ఔట్ క్యాంపస్‌ను ప్రారంభించారు.

మెట్రో పింక్ లైన్ ప్రారంభం

బెంగళూరు మెట్రో పింక్ లైన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం టికెట్ కొనుగోలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి మెట్రోలో ప్రయాణించారు. సుమారు రూ.3,470 కోట్ల వ్యయంతో కఠిన అగ్రహార నుంచి తావరెకెరె వరకు ఈ మార్గాన్ని నిర్మించారు. అలాగే బెంగళూరు--మంగళూరు--మడ్గావ్ మధ్య వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరించిన రైల్వే స్టేషన్లను కూడా జాతికి అంకితం చేశారు. వీటిలో తామరాజనగర్, చిక్కమగళూరు, సక్లేశ్‌పూర్, సుబ్రహ్మణ్య రోడ్ స్టేషన్లు ఉన్నాయి. బాగల్‌కోట్--వందల్ మధ్య 45 కిలోమీటర్ల రైల్వే డబ్లింగ్ పనులను సైతం ప్రారంభించారు.

దేశంలోనే తొలి భూగర్భ ఎల్‌పీజీ నిల్వ కేంద్రం

మంగళూరులో రూ.850 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన భూగర్భ ఎల్‌పీజీ నిల్వ కేంద్రాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. కొప్పళ్, గదగ్ ప్రాంతాల్లో రూ.4,450 కోట్లతో చేపట్టిన విద్యుత్ ప్రసార ప్రాజెక్టును, బీదర్‌లో రూ.1,371 కోట్లతో నిర్మించిన సౌర విద్యుత్ ప్రసార ప్రాజెక్టును ప్రారంభించారు. దావణగెరె, చిత్రదుర్గ, బళ్లారి ప్రాంతాల్లో ఇంధన ప్రసార వ్యవస్థల అభివృద్ధికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేశారు. మైసూరు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మించిన కాస్మోస్--మైసూరు ప్లానిటోరియంను ప్రారంభించారు. బెంగళూరులోని హరళకుంటలో గెయిల్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్ రోజుకు సుమారు 100 టన్నుల తడి వ్యర్థాలను ప్రాసెస్ చేసి 12.8 టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేయనుంది.

8కే రిజల్యూషన్ ప్లానిటోరియం!

దేశంలోనే తొలిసారిగా మైసూరులో ఏర్పాటు
'కాస్మోస్--మైసూరు'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియంను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. కర్ణాటకలోని మైసూరులో ఏర్పాటు చేసిన ఈ ప్లానిటోరియంకు 'కాస్మోస్--మైసూరు'గా నామకరణం చేశారు. భారత ఖగోళ భౌతిక పరిశోధనా సంస్థ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్) దీనిని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే 8కే రిజల్యూషన్ ఎల్ఈడీ డోమ్ సాంకేతికతను కలిగిన తొలి ప్లానిటోరియంలలో ఇది ఒకటిగా నిలిచింది. అంతరిక్షం, గ్రహాలు, నక్షత్రాలు, ఇతర ఖగోళ వస్తువులు, విశ్వంలోని అద్భుతాలను అత్యంత స్పష్టంగా, వాస్తవిక అనుభూతితో వీక్షించే అవకాశం ఇందులో కల్పించారు. సాధారణ ప్లానిటోరియంలలో ప్రొజెక్షన్ వ్యవస్థల ద్వారా ఆకాశ దృశ్యాలను ప్రదర్శిస్తారు. అయితే కాస్మోస్--మైసూరులో అత్యాధునిక ఎల్ఈడీ డోమ్ సాంకేతికతను వినియోగించారు. దీనివల్ల డోమ్ మొత్తం మీద అత్యధిక రిజల్యూషన్‌తో కూడిన దృశ్యాలను ప్రదర్శించవచ్చు. సంక్లిష్టమైన ఖగోళ శాస్త్ర అంశాలను సైతం విద్యార్థులు, పరిశోధకులు, సామాన్య ప్రజలు సులభంగా అర్థం చేసుకునేందుకు ఈ సాంకేతికత దోహదపడనుంది. అంతరిక్షంలోని గ్రహాలు, నక్షత్రాలు, గెలాక్సీలు, విశ్వ నిర్మాణం వంటి అంశాలను మరింత స్పష్టంగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఈ ప్లానిటోరియం ఏర్పాటుకు ముందు మూడేళ్లపాటు ఖగోళ విజ్ఞానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మైసూరు నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించేందుకు భారత ఖగోళ భౌతిక పరిశోధనా సంస్థ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించింది. కాస్మోస్--మైసూరు ప్రారంభంతో ఖగోళ విజ్ఞాన బోధనలో మరిన్ని కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్లానిటోరియం కేంద్రంగా క్రమబద్ధమైన విద్యా కార్యక్రమాలను చేపట్టేందుకు భారత ఖగోళ భౌతిక పరిశోధనా సంస్థ ప్రణాళిక రూపొందించింది.

మోదీ నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు!

ఇందులోనే ఆధారాలన్నీ ఉన్నాయి
ఫోన్ ట్యాపింగ్ సంగతి మోదీకీ తెలుసు.. అందుకే చర్చకు రావడం లేదు
మోదీతో ముఖాముఖి బహిరంగ చర్చకు నేను సిద్ధం
నాతో చర్చ తర్వాత ఆయన ప్రధానిగా కొనసాగలేరు
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. తనపై, ఇతర అంశాలపై తాను చేస్తున్న ఆరోపణలకు సంబంధించిన ఆధారాలన్నీ తన మొబైల్ ఫోన్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతున్న విషయం ప్రధాని మోదీకి కూడా తెలుసని ఆరోపించారు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వహించిన 'ఆస్క్ మీ' ఇంటరాక్టివ్ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీతో నేరుగా ముఖాముఖి బహిరంగ చర్చ జరపాలని మరోసారి సవాల్ విసిరారు. విదేశీ శక్తుల ప్రభావంతో ఎవరు పనిచేస్తున్నారు? దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నది ఎవరు? అనే విషయాలు బహిరంగ చర్చ ద్వారా తేలిపోతాయని అన్నారు. ఈ చర్చకు న్యాయనిర్ణేతగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను లేదా అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీని నియమించినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని గతంలోనూ స్పష్టం చేసినట్లు గుర్తుచేశారు.

పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు

వ్యవసాయ చట్టాలు, ఓట్ చోరీ ఆరోపణలు, ఎస్ఐఆర్, చైనా అంశం, జనరల్ ఎం.ఎం. నరవణె పుస్తకం, ఎప్స్టీన్ వ్యవహారం వంటి అంశాలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు ప్రయత్నించినప్పటికీ తనకు అవకాశం కల్పించలేదని రాహుల్‌గాంధీ విమర్శించారు. తన మైక్‌ను కూడా నిలిపివేశారని ఆరోపించారు. గతంలో తన ఫోన్‌తోపాటు పలువురు రాజకీయ నాయకుల ఫోన్లలో పెగాసస్ స్పైవేర్‌ను అమర్చారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు తన ఫోన్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

నాతో చర్చ తర్వాత మోదీ ప్రధానిగా కొనసాగలేరు!

ప్రధాని నరేంద్ర మోదీ తనతో ముఖాముఖి బహిరంగ చర్చకు వస్తే, ఆ తర్వాత ఆయన ప్రధానిగా కొనసాగలేరని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. మోదీతో నేరుగా చర్చ జరపాలన్న తన సవాల్‌ను మరోసారి పునరుద్ఘాటించారు. సుదీర్ఘ ప్రసంగాలకు బదులుగా నేరుగా ప్రశ్నలు, సమాధానాల రూపంలో చర్చ సాగాలని అభిప్రాయపడ్డారు. కేవలం 12 రోజుల వ్యవధిలోనే మోదీకి ఏడోసారి చర్చకు రావాలని రాహుల్‌గాంధీ సవాల్ విసరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రాహుల్ సవాల్‌ను తోసిపుచ్చిన బీజేపీ

రాహుల్‌గాంధీ సవాల్‌పై బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో చర్చలకు రాహుల్‌గాంధీయే దూరంగా ఉంటున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఏ అంశంపైనైనా చర్చించడానికి పార్లమెంటే సరైన వేదిక అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

ట్రక్కును ఢీకొన్న కాలేజీ మినీ బస్సు.. 24 మంది మృతి.. 20 మందికి తీవ్ర గాయాలు

గువాహటి: అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాజీరంగ జాతీయ పార్కు సమీపంలోని గొలాఘాట్ జిల్లా రంగాజన్ వద్ద ట్రక్కు, ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. బొకాఘాట్ నుంచి నాగావ్ వైపు వెళ్తున్న మినీ బస్సును ఎదురుగా వస్తున్న కంటైనర్ ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మినీ బస్సు పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. కొందరు వాహనం శిథిలాల్లో చిక్కుకుపోవడంతో సహాయక చర్యలు కష్టతరంగా మారాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని, బాధితుల్లో చాలామంది కళాశాల తరగతులు ముగించుకుని తిరిగి వస్తున్న విద్యార్థులేనని ఓ పోలీసు అధికారి తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని హోరాహాట్ మోడల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం మినీ బస్సు అధిక వేగంతో ప్రయాణిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. కాజీరంగ ప్రాంతంలో విధించిన వేగ పరిమితులను ఉల్లంఘించి ఉండవచ్చన్న కోణంలో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం హిమంత దిగ్భ్రాంతి

కాజీరంగలో జరిగిన ఘోర ప్రమాదంపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో అసోం రాష్ట్రం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మృతుల కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

మినీ బస్సుపై 12 ట్రాఫిక్ చలాన్లు పెండింగ్

స్థానిక మీడియా కథనాల ప్రకారం ప్రమాదానికి గురైన మినీ బస్సుపై గతంలో 12 ట్రాఫిక్ చలాన్లు నమోదయ్యాయి. వీటికి సంబంధించి మొత్తం రూ.88,500 జరిమానాలు విధించగా, ఇంకా రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. అసోంలో వాణిజ్య వాహనాలు నిర్దిష్ట వేగ పరిమితిని ఉల్లంఘిస్తే రూ.4,000 జరిమానా విధించే నిబంధన ఉంది. 2020-2024 మధ్యకాలంలో రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 15,306 మంది మరణించినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

74 దేశాల్లో మైక్రోసాఫ్ట్ సేవలకు బ్రేక్!

సాంకేతిక సమస్యతో స్తంభించిపోయిన
ఔట్‌లుక్, టీమ్, ఆఫీస్ 365, ఇతర అప్లికేషన్లు

హాంగ్‌కాంగ్ : ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవల్లో తలెత్తిన సమస్యతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఐటీ సహా పలు రంగాల కంపెనీలు ఎక్కువగా వినియోగించే ఔట్‌లుక్, మైక్రోసాఫ్ట్ 365, టీమ్స్ సహా పలు అప్లికేషన్లు అందుబాటులో లేకపోవడంతో వేలాది సంస్థ లు, కార్యాలయాలు, ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. గురువారం సాయంత్రం ప్రారంభమైన ఈ అంతరాయం శుక్రవారం కూడా కొనసాగింది. ప్రపంచవ్యాప్తంగా 74 దేశాల్లో వినియోగదారులకు ఈ సమస్యలు తలెత్తాయి. అయితే ఈ సమస్యలకు సైబర్ దాడి వంటివేమీ కారణం కాదని.. అంతర్గత సాంకేతిక ప్రక్రియలో తలెత్తిన లోపాలు, సర్వర్ల కాన్ఫిగరేషన్‌లో చేసిన మార్పులే సమస్యకు దారితీశాయని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రకటించింది. కొన్ని సర్వర్లపై అసాధారణ స్థాయిలో భారం పెరగడంతో స్తంభించిపోయాయని, దానితో డేటా ట్రాఫిక్‌ను ఇతర సర్వర్లకు మళ్లించాల్సి వచ్చిందని తెలిపింది. ఈ క్రమంలో మిగతాసర్వర్లపైనా ఒత్తిడి పెరిగి సమస్య విస్తరించిందని వివరించింది. కొన్ని సర్వర్లను పునరుద్ధరించి నా భారీగా డేటా ట్రా ఫిక్ రావడంతో మళ్లీ స్తంభించిపోయినట్లు తెలిపింది. శుక్రవారం రాత్రికల్లా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో సేవలను కొంతమేర పునరుద్ధరించామని, యూరప్ లోనూ పరిస్థితి మెరుగుపడుతోందని సంస్థ వెల్లడించింది.

కీలక సేవలు స్తంభించడంతో ఇబ్బందులు

మైక్రోసాఫ్ట్ కీలక సేవలు పనిచేయకపోవడంతో వివిధ రంగాల్లోని కంపెనీల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ-మెయిల్ సేవలకు సంబంధించిన ఔట్‌లుక్ పనిచేయకపోవడంతో సందేశాలు పంపడం, స్వీకరించడం, చదవడం సాధ్యం కాకపోవడం, కార్యాలయాల మధ్య సమాచార మార్పిడి నిలిచిపోవడం వంటివి ఇబ్బందిగా మారాయి. టీమ్స్ అప్లికేషన్ పనిచేయక చాటింగ్, ఆన్‌లైన్ సమావేశాలు, కార్యాలయా ల మధ్య సమాచార మార్పిడికి ఆటంకం ఏర్పడింది. మైక్రోసాఫ్ట్ వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్ వంటి అప్లికేషన్ల ఆన్‌లైన్ సేవలు, వన్‌డ్రైవ్ క్లౌడ్ నిల్వ, షేర్‌పాయింట్ ద్వారా డాక్యుమెంట్ల షేరింగ్, మైక్రోసాఫ్ట్ ఏఐ కోపైలట్ సేవలపైనా ప్రభావం పడింది. మైక్రోసాఫ్ట్ సేవలపై ఆధారపడే ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్ సంస్థల కనెక్టర్లపైనా ప్రభావం పడినట్లు సమాచారం. బ్రిటన్‌లో నేషనల్ హెల్త్ సర్వీసు సేవలు, పలు పోలీసు విభాగాల్లో ఫిర్యాదుల స్వీకరణ, నార్వేలో పలు మంత్రిత్వ శాఖల్లో, సింగపూర్ ప్రభుత్వ ఈ-మెయిల్ వ్యవస్థ, ఫిలిప్పీన్స్‌లో సుప్రీంకోర్టు కార్యకలాపాలు ప్రభావితమైనట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి.

ఐఏఎఫ్ వింగ్ కమాండర్ పై అభియోగాలు

పాక్ నిఘా కార్యకర్తతో ఐఏఎఫ్ అధికారి బేరం
ఒక్కో ఫొటోకు ప్రతిగా యుద్ధ ప్రణాళిక వివరాలు
వాట్సాప్ చాట్‌లో కీలక సమాచారం లీక్
2026 జనవరి 12 నుంచి ఏప్రిల్ 1 వరకు సంభాషణలు
ఐఏఎఫ్ వింగ్ కమాండర్‌పై అభియోగాలు
ఐదుగురు సహచర అధికారుల పరికరాల్లో స్పైవేర్
ఢిల్లీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు

న్యూఢిల్లీ: వ్యక్తిగత వ్యామోహానికి లోనై దేశ భద్రతనే ప్రమాదంలోకి నెట్టినట్లు భారత వైమానిక దళానికి చెందిన ఓ వింగ్ కమాండర్‌పై ఢిల్లీ పోలీసులు అభియోగాలు మోపారు. పాకిస్థాన్‌కు చెందిన అనుమానిత నిఘా కార్యకర్త నుంచి నగ్న ఫొటోలు పొందేందుకు ప్రతిగా భారత సైనిక రహస్యాలను ఆమెకు చేరవేసినట్లు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. యుద్ధ ప్రణాళికలు, డ్రోన్ వ్యవస్థల సామర్థ్యాలు, యుద్ధ విమానాల మోహరింపు వివరాలు వంటి కీలక సమాచారాన్ని వాట్సాప్ ద్వారా పంపినట్లు దర్యాప్తు అధికారులు ఆరోపించారు. ఢిల్లీ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్ ప్రకారం.. ఐఏఎఫ్ వింగ్ కమాండర్ 2026 జనవరి 12 నుంచి ఏప్రిల్ 1 వరకు పాకిస్థాన్‌కు చెందిన అనుమానిత నిఘా కార్యకర్తతో వాట్సాప్ ద్వారా సంబంధాలు కొనసాగించారు. ఈ క్రమంలో ఆమె పంపిన ఓ నగ్న ఫొటోకు ప్రతిగా అత్యంత రహస్యమైన యుద్ధ ప్రణాళికకు సంబంధించిన ఒక పేజీని అధికారి పంపినట్లు పోలీసులు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె నుంచి వచ్చే ప్రతి తదుపరి ఫొటోకు ప్రతిగా యుద్ధ ప్రణాళికలోని మరో పేజీని అందిస్తానని హామీ ఇచ్చినట్లు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో మరో కీలక ఆరోపణ కూడా వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన అనుమానిత కార్యకర్త పంపిన మాల్వేర్ అప్లికేషన్లను ఉపయోగించి సమాచారాన్ని సేకరించేందుకు అధికారి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, ఆమె ఆదేశాల మేరకు తన కింద పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందికి చెందిన సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ పరికరాల్లోనూ మాల్వేర్ లేదా స్పైవేర్‌ను ఇన్‌స్టాల్ చేసినట్లు చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

వేల సంఖ్యలో వాట్సాప్ సందేశాలు

అధికారి, అనుమానిత పాక్ నిఘా కార్యకర్త మధ్య జరిగిన సంభాషణలను పరిశీలించిన ఫోరెన్సిక్ బృందాలు భారీ స్థాయిలో డిజిటల్ సమాచారాన్ని గుర్తించాయి. వాట్సాప్‌లో మొత్తం 3,008 టెక్స్ట్ సందేశాలు, 65 ఫొటోలు, 85 రిప్లైలు, 42 వాయిస్ కాల్స్, నాలుగు వీడియో కాల్స్, ఆరు వెబ్ లింకులు ఉన్నట్లు గుర్తించారు.

సోషల్ మీడియా ద్వారా హనీట్రాప్?

విచారణలో భాగంగా పోలీసులు ఈ వ్యవహారాన్ని హనీట్రాప్ కోణంలోనూ పరిశీలించారు. వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఓ మహిళ సోషల్ మీడియా ద్వారా అధికారిని సంప్రదించినట్లు దర్యాప్తు వర్గాలు గతంలో వెల్లడించాయి. తొలుత సాధారణ పరిచయంగా ప్రారంభమైన సంభాషణలు క్రమంగా వీడియో కాల్స్, వ్యక్తిగత ఫొటోల మార్పిడికి దారితీసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సైనిక సమాచారాన్ని సేకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భారత వైమానిక దళం అందించిన సమాచార ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేపట్టారు. వింగ్ కమాండర్‌ను అరెస్టు చేసిన పోలీసులు, దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో వింగ్ కమాండర్‌పై 1923 నాటి అధికారిక రహస్యాల చట్టం (Official Secrets Act) కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం.

యూఏఈలో ట్రక్కు బీభత్సం

23 వాహనాలు ఢీ.. 14 మంది మృతి.. మృతుల్లో పలువురు భారతీయులు

దుబాయ్ : యూఏఈలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఫుజైరా ఎమిరేట్‌లో ఓ ట్రక్కు అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొట్టగా మంటలు చెలరేగడంతో భారీ ప్రాణనష్టం సంభవించింది. గురువారం అర్ధరాత్రి జరిగిన అత్యంత ఘోరమైన ఈ రోడ్డు ప్రమాదంలో 14 మంది ప్రాణాలు కోల్పోగా 30 మంది గాయపడ్డారు. మృతుల్లో భారతీయులు కూడా ఉన్నారని భారత కాన్సులేట్ వెల్లడించింది. ఫుజైరా ఎమిరేట్ ముఖద్వారం వద్ద షేక్ ఖలీఫా బిన్ జియాద్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగిందని స్థానిక పోలీసులు తెలిపారు. ఓ ట్రక్కు డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోగా.. ఆ వాహనం అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొట్టి బోల్తా పడిందని పేర్కొన్నారు. ఆ సమయంలో ట్రాఫిక్ వల్ల వాహనాలు నెమ్మదిగా కదులుతుండడంతో ఐదు ట్రక్కుల సహా 23 వాహనాలు ఒకదానిని మరొకటి ఢీకొన్నాయని తెలిపారు. ఈ క్రమంలో ట్రక్కులో మంటలు చెలరేగి ఇతర వాహనాలకు వ్యాపించడంతో ప్రాణ నష్టం అధికంగా జరిగిందని వెల్లడించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించేందుకు కృషి:: ఎమ్మెల్యే



ప్రజా దీవెన,కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్లలను లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్ఎస్వీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలోనియోజకవర్గంలోని ఆరు మండలాలు, కోదాడ పట్టణ పరిధికి చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగాపింఛన్లనుఅందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేయూత పింఛన్లను అందిస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితర వర్గాలకు పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు.కోదాడ నియోజకవర్గంలో ఇప్పటికే 37,120 మంది లబ్ధిదారులు ప్రతి నెలా పింఛన్లు పొందు తున్నారని సెప్టెంబర్ 2026 నుంచి కొత్తగా మరో 4,674 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లతో మరింత మంది అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 26న జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్



ప్రజా దీవెన, నల్లగొండ: దళితుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన హ క్కులపై దళిత సమాజంతో పా టు ప్రతి ఒక్కరికీ అవగాహన క ల్పించాల్సిన బాధ్యత నాయకు లు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు.శుక్రవారం నల్లగొండలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకి నరసింహ ఆధ్వర్యంలో ని ర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశానికి కాంతి కిరణ్ ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓడించి, ఆయన పట్ల అవమానకరంగా వ్యవహరించిందని విమర్శించా రు. తెలంగాణలో దళితులకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా దళితులను మోసం చేస్తోందని ఆరోపించారు. దళితుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం రాజ్యాంగం క ల్పించిన అవకాశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ము ఖ్యంగా నవంబర్ 26న నిర్వహిం చనున్న భారత రాజ్యాంగ దినో త్సవాన్ని నల్లగొండ జిల్లా వ్యాప్తం గా ఘనంగా జరపాలని పిలుపు నిచ్చారు. ప్రతి మండలంలో ప్ర త్యేక కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు వివరించాలని నాయకులు, కా ర్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నా గరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అం కురీ నర్సింహ, సీనియర్ నాయ కులు చింత ముత్యాల రావు, రా ష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, గోరేటి అరవింద్, రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి మం గళారపు రాందాస్, రాష్ట్ర నా యకులు మాస శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకుడు కొమ్ము రాందాస్, జిల్లా ప్రధాన కార్య దర్శులు చినేని జాని, ఉబ్బపల్లి నాగరాజు, చిత్రం ఉదయ్, బో య సదానంద, జిల్లా ఉపాధ్య క్షులు దాసరి ఈశ్వర్, బొమ్మిడి శ్రీకాంత్, రావుల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, ముడుసు భిక్షపతి, చింతపల్లి వెంకన్న, బడుపుల నగేష్, నల్లగొండ లింగయ్య, గాదె వేణు, క్రాంతి కుమార్‌తో పాటు జిల్లా పదాధికారులు, ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: సైదులు



ప్రజా దీవెన కోదాడ : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం నాడు సామూహిక సెలవు పత్రాలను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎండి. సలీం షరీఫ్ సమర్పించినారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉ ద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోను విడుదల చేసిన నవంబర్ 17 సందర్భాన్ని గుర్తుచేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సి పి ఎస్ ఈ యు) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నవంబర్ 17 సామూహిక సెలవు తో శాంతియుత నిరసన పాటిస్తూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్ కోదాడ సిపిఎస్ ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వేణు కుమార్,సిద్ధిక్,హమిద్,మనోహర్, శ్రీనివాస్రావు,నరసింహారావు, దీప్తి పాల్గొన్నారు.

పది రోజుల్లో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ఆదేశం
రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరణ
నల్గొండలో 480 ఇందిరమ్మ ఇళ్లు
కొత్తగా 27,255 మందికి చే యూత పెన్షన్లు మంజూరు



ప్రజా దీవెన, నల్లగొండ: ఖరీఫ్ ధా న్యం కొనుగోలు ప్రక్రియను మరిం త వేగవంతం చేసి, రానున్న పది రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురుచూడా ల్సిన పరిస్థితి రాకుండా అన్ని శా ఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని స్పష్టం చేశా రు. నల్గొండ, నకిరేకల్ నియోజక వర్గాల్లో ధాన్యం ముందుగానే కొ నుగోలు కేంద్రాలకు చేరుతున్నం దున అక్కడ సేకరణను ప్రాధా న్యతతో పూర్తి చేయాలని సూ చించారు.శుక్రవారం నల్గొండ జి ల్లా కలెక్టరేట్‌లో మిర్యాలగూడ ఎ మ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మె ల్సీ శంకర్ నాయక్, నల్గొండ మే యర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి 2026-27 ఖరీ ఫ్ ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సంబంధిత అధి కారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సు మారు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అం చనా వేసినట్లు కలెక్టర్ వివరిం చారు. ఇందులో 7 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 2.35 ల క్ష ల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం ఉంటుందని తెలిపారు. మొత్తం 307 కొనుగోలు కేంద్రాలను ప్ర తి పాదించగా, ఇప్పటికే 100 కేంద్రా లను ప్రారంభించి, 65 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్లు వెల్లడిం చారు. ఇప్పటివరకు 55,174 మె ట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు వివరిం చా రు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ని ల్వ చేసేందుకు ప్రభుత్వ గోదా ములను వినియోగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దీనిపై స్పందిం చిన మంత్రి, భవిష్యత్ అవస రా లను దృష్టిలో ఉ ంచుకొని గోదా ముల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మ హిళా సంఘాల ఆధ్వర్యంలో గో దాముల నిర్వహణకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున, వచ్చే రెండేళ్లలో జిల్లాలో అవసరమైన గోదాములను సిద్ధం చేయాల న్నారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే జిల్లాలో నా లుగు లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉ ందని, దీం తో ధాన్యం ఉత్పత్తి మరింత పె రుగుతుందని మంత్రి పేర్కొన్నా రు. అందుకు అనుగుణంగా ఇ ప్పటి నుంచే నిల్వ సదుపాయా లను అభివృద్ధి చేయాలన్నారు. ప్రతిరోజూ కనీసం గంటపాటు ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని కలెక్టర్‌ను ఆదే శించారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం గా ఉండాలి

రానున్న రోజుల్లో ఎల్‌నినో పరి స్థి తులను దృష్టిలో ఉ ంచుకొని తా గునీరు, సాగునీరు, విద్యుత్ విని యోగం, ఆరుతడి పంటల సాగు పై ప్రజల్లో విస్తృత అవగాహన క ల్పించాలని మంత్రి సూచించా రు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వా యర్లలో ఉన్న నీటి నిల్వలు వ చ్చే వర్షాకాలం వరకు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతా యని కలెక్టర్ వివరించారు. అం దువల్ల నీటిని పొదుపుగా విని యోగించుకోవాల్సిన అవసరా న్ని ప్రజలకు తెలియజేస్తున్నా మ ని, రైతులు ఆరుతడి పంటల వై పు మొగ్గుచూపేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాపై ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసరావును మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు 14 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఎలాంటి ఇ బ్బం దులు లేవని ఎస్ఈ వెల్లడించా రు.

నల్గొండలో 480 ఇందిరమ్మ టవ ర్స్ ఇళ్లు

నల్గొండ పట్టణంలోని నిరుపేద ల కు సొంతింటి కల సాకారం చేసేం దుకు దేవరకొండ రోడ్డులోని మా మిళ్లగూడెం సమీపంలో ఇందిర మ్మ టవర్స్ నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తం 12 టవర్లలో ఒక్కో టవర్‌కు 40 చొ ప్పున 480 ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపా రు. ఇందుకోసం ఆరు ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ప్రతి పాదించగా మంత్రి అంగీకరించి, వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపించాలని ఆదేశించారు. నల్గొండ పట్టణంలో ప్రతి సంవ త్సరం 500 చొప్పున మొత్తం 2, 000 ఇళ్లను ఇల్లు లేని నిరుపేద లకు అందిస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని ఏ డాదిలోపు పూర్తి చేయాలని అధి కారులకు స్పష్టం చేశారు.

చందనపల్లి డంపింగ్ యార్డు తరలింపునకు ఆదేశం

చందనపల్లి డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా మరో ప్రాంతానికి తరలించేందుకు చ ర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశిం చారు. గ్రామాలు లేని ప్రాంతంలో 100 ఎకరాల స్థలాన్ని గుర్తించి అక్కడ నూతన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలన్నారు. అవ సరమైతే కార్పొరేషన్ ద్వారా రు ణం తీసుకొని నిర్మాణం చేపట్టా లని సూచించారు.ఛాయా సోమే శ్వర స్వామి దేవాలయాన్ని ప ర్యాటక కేంద్రంగా అభివృద్ధి చే యనున్న నేపథ్యంలో అక్కడ పా ర్కు ఏర్పాటు, చెరువు కట్ట సుం దరీకరణ, ఆలయ అభివృద్ధి, పా నగల్ ఉ దయ సముద్రం నుంచి తాగునీటి సరఫరా వంటి అంశా లను దృష్టిలో ఉంచుకొని డంపిం గ్ యార్డును త్వరితగతిన తర లించాలని కలెక్టర్‌కు సూచించా రు.ఈ సమీక్షలో జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శి క్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రె డ్డి, పౌరసరఫరాలు, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొ న్నారు.

నల్గొండలో కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ

నల్లగొండ: పేద ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అ ర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభు త్వ ధ్యేయమని స్పష్టం చే శారు. భవిష్యత్తులో చేయూత పె న్షన్ మొత్తాన్ని రూ.4,000కు పెం చే అంశం ముఖ్యమంత్రి స్థాయి లో పరిశీలనలో ఉందని వెల్లడిం చారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూ రు చేసిన చేయూత పెన్షన్లను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటి నుంచే కాంగ్రెస్ ప్రభు త్వం పేదల సంక్షేమానికి ప్రాధా న్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తర్వాత మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం, సన్నబి య్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథ కాలను అమలు చేస్తోందని తెలి పారు. నల్గొండ పట్టణంలో మా మిళ్లగూడెం సమీపంలో 480 ఇం దిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించనున్నట్లు మరోసారి వెల్ల డించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటా యిస్తామని, ఇల్లు లేని వారం ద రికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇ చ్చారు.పెన్షన్లు రాని వారు నిరాశ చెంద కుండా కొత్తగా దరఖాస్తు చే సుకోవాలని సూచించారు. ప్రజల కు ఎలాంటి సమస్యలు ఉన్నా త న దృష్టికి తీసుకురావాలని, పద వి లో ఉన్నా లేకున్నా ప్రజల కో సం పనిచేస్తానని మంత్రి అన్నా రు.

నల్గొండ జిల్లాలో 27,255 కొత్త పెన్షన్లు

నల్గొండ జిల్లాలో ప్రస్తుతం ప్రతి నె లా 1,97,262 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం తాజాగా మరో 27,255 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేసిందని వెల్లడించారు. నల్గొండ నియోజ కవర్గానికి 4,259 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు వివరించారు. ఐదు కేటగిరీల్లో వచ్చిన దరఖా స్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపిక చే సినట్లు తెలిపారు. ప్రస్తుతం అర్హ లైన పెన్షనర్లకు నెలకు రూ.2, 01 6 చొప్పున వారి బ్యాంకు ఖాతా ల్లో జమ చేస్తున్నామని చెప్పా రు. పెన్షన్ రాని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచిం చారు.

2,430 దరఖాస్తుల్లో 2,036 మం దికి అర్హత

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పె న్షన్లు పేదలకు కేవలం ఆర్థిక సహా యం మాత్రమే కాకుండా ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు. నల్గొండ కార్పొరేషన్ పరిధిలో కొత్త పెన్షన్ల కోసం 2,430 దరఖా స్తులు రాగా, వాటిలో 2,036 మంది అర్హత సాధించారని వెల్ల డించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఇ చ్చిన హామీ మేరకు ప్రభుత్వం చే యూత పెన్షన్లను అందిస్తోందని, బడుగు బలహీన వర్గాల సంక్షే మానికి ప్రభుత్వం కట్టుబడి ఉం దని అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 లక్షల మందికి పెన్షన్లు అందిస్తూ ప్రభు త్వం సామాజిక భద్రత కల్పిస్తోం దన్నారు. ఈ నెల 19వ తేదీ నుం చి కొత్తగా మంజూరైన పెన్షన్లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని తెలిపారు. అనంతరం మంత్రి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉ త్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, శిక్షణ సహాయ క లె క్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొ న్నారు.





కుష్ట వ్యాధిని ను దాచొద్దు.. తొలిదశలోనే గుర్తిస్తే నయం

రావులపల్లిలో 44 మందికి పరీక్షలు..
నలుగురికి నిర్ధారణ



ప్రజా దీవెన, తుంగతుర్తి: జాతీయ కుష్ట వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కుష్ట వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి పరిధిలో మొత్తం 44 మంది కుష్ట వ్యాధి అనుమానితులను గుర్తించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి తెలిపారు. గుర్తించిన 44 మంది అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, తదుపరి నిర్ధారణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా, నలుగురికి కుష్ట వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. కుష్ట వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయి చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, తద్వారా శారీరక వైకల్యాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కుష్ట వ్యాధికి ఉచితంగా పరీక్షలు మరియు చికిత్స అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కుష్ట వ్యాధి పట్ల ప్రజలు ఎలాంటి అపోహలు, వివక్షకు తావివ్వకుండా, చర్మంపై స్పర్శ జ్ఞానం లేని మచ్చలు, చేతులు మరియు కాళ్లలో తిమ్మిర్లు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్య సిబ్బందికి సహకరిస్తూ కుష్ట వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని డాక్టర్ లింగమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య సహాయక అధికారి సురేష్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి కుష్ట వ్యాధి బాధ్యులు గాజుల సోమన్న, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

సూర్యాపేట పోలీసుల మెరుపు దాడి, రూ.25 లక్షల గంజాయి పట్టివేత

ఒడిశా నుంచి మహారాష్ట్రకు సాగుతున్న అక్రమ రవాణా గు ట్టురట్టు

112 కిలోల గంజాయిస్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్, మరో ముగ్గురి కోసం గాలింపు

బ్రేక్‌డౌన్‌తో బయటపడిన అక్ర మ రవాణా వాహనం కోసం తిరిగొచ్చి పోలీసులకు చిక్కిన నిందితులు





ప్రజా దీవెన, సూర్యాపేట: ఒడిశా నుంచి మహారాష్ట్రకు సాగుతు న్న గంజాయి అక్రమ రవాణా ముఠా ఆటలకు సూర్యాపేట పో లీసులు చెక్ పెట్టారు. పక్కా ని ఘా, చాకచక్యంతో వ్యవహరించి న పోలీసులు ఏకంగా రూ.25 ల క్షల విలువైన 112 కిలోల గంజా యిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మ రో ముగ్గురు నిందితులు పరారీ లో ఉండటంతో వారి కోసం ప్రత్యే క బృందాలతో గాలింపు చేపట్టా రు.జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా లో భాగంగా సూర్యాపేట పట్ట ణంలోని రెండో టౌన్ పోలీస్ స్టేష న్ పరిధిలో ఈ భారీ అక్రమ రవా ణా వ్యవహారం వెలుగులోకి వ చ్చింది. శు క్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కె. నరసింహ కేసు వివరాలను వెల్ల డించారు. మహారాష్ట్రకు చెందిన ఐదుగురు వ్యక్తులు సులభంగా డబ్బు సం పాదించాలనే దురాశతో గంజా యి అక్రమ రవాణాకు తెరలేపా రు. ఒక్కొక్కరు రూ.50 వేల చొ ప్పున పెట్టుబడి పెట్టి ఒడిశాలోని జగన్నాథపురి ప్రాంతానికి వెళ్లి గు ర్తుతెలియని వ్యక్తుల నుంచి కిలో రూ.2 వేల చొప్పున 112 కిలోల గంజాయిని మొత్తం రూ.2.24 ల క్షలకు కొనుగోలు చేశారు. అనం తరం వాటిని 41 ప్యాకెట్లుగా త యారుచేసి ఇన్నోవా కారులో నిం పి మహారాష్ట్రకు తరలించేందు కు బయలుదేరారు.

ఎస్కార్ట్ కారుతో పోలీసుల కదలి కలపై నిఘా!

పోలీసుల తనిఖీల నుంచి తప్పిం చుకునేందుకు నిందితులు ప్రత్యే క వ్యూహం అమలు చేశారు. మ రో ఎర్టిగా కారును ముందుగా ఎ స్కార్ట్‌గా నడుపుతూ పోలీసుల కదలికలను గమనించేవారు. ఎ క్కడైనా తనిఖీలు ఉంటే వెనుక వస్తున్న ఇన్నోవా కారులోని వారి కి సమాచారం చేరవేసేలా ప్రణా ళిక రూపొందించారు. అయితే న వంబర్ 7న సూర్యాపేట పట్టణ శివారులోని ఎన్‌హెచ్-65 జాతీ య రహదారిపై పద్మావతి ఫంక్ష న్ హాల్ సమీపంలో ఇన్నోవా కా రు అకస్మాత్తుగా బ్రేక్‌డౌన్ అయిం ది. దీంతో చేసేదేమీ లేక గంజా యితో సహా కారును రహదారి పక్కన వదిలేసి నిందితులు అక్క డి నుంచి పరారయ్యారు.

వాహనం కోసం వచ్చి పోలీసు లకు చిక్కారు

అనుమానాస్పదంగా ఇన్నోవా కా రు నిలిపి ఉన్నట్లు సమాచారం అందడంతో సూర్యాపేట రెండో టౌన్ ఎస్సైలు కె. గోపికృష్ణ, బి. రామచంద్రం సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. కారులో 41 ప్యాకెట్లుగా ఉన్న 112 కిలోల గం జాయిని గుర్తించి పంచుల సమ క్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఇన్నోవా కారును కూడా సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ఈ కే సు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వదిలేసిన ఇ న్నోవా కారును తిరిగి తీసుకెళ్లేం దుకు నవంబర్ 12న సూర్యాపే టకు వచ్చిన ఇద్దరు నిందితుల ను పోలీసులు గుర్తించి అదుపు లోకి తీసుకున్నారు. విచారణలో వీరు గంజాయి అక్రమ రవాణా ముఠాలో సభ్యులుగా ఉన్నట్లు వెల్లడైంది. అరెస్టయిన నిందితుల్లో మహారా ష్ట్ర బీడ్ జిల్లాకు చెందిన ఆకాష్ విజయ్ దాబే కర్ (23), బుల్దానా జిల్లాకు చెందిన ఆకాష్ దిలీప్ మోరే (32) ఉండగా వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను కూ డా పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి న్యా యస్థానంలో హాజరుపరిచి రి మాండ్‌కు తరలించారు. పరారీ లో ఉ న్న మరో ముగ్గురి కోసం ప్ర త్యేక పోలీసు బృందాలు గాలిస్తు న్నాయి.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం.. ఎస్పీ హెచ్చరిక

గంజాయి అక్రమ రవాణా, విక్ర యాలపై జిల్లా పోలీసులు ప్రత్యే క నిఘా కొనసాగిస్తున్నారని ఎ స్పీ కె. నరసింహ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలు యువత ఆరో గ్యాన్ని, కుటుంబాలను, భవిష్య త్తును నాశనం చేస్తాయని పేర్కొ న్నారు. ఇలాంటి అక్రమ కార్యక లాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేద ని హెచ్చరించారు.జిల్లాలో ఎక్క డైనా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు తెలి స్తే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వా రి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభి నందనలు

ఈ కేసును సమర్థవంతంగా ఛే దించిన పట్టణ సీఐ వెంకటయ్య, రెండో టౌన్ ఎస్సైలు కె. గోపికృష్ణ, రామచందర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, కానిస్టేబుళ్లు కొండా రమేష్, ఎన్. నవీన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మీడియా సమావేశంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ మహాసభలకు సిద్ధమైన తుంగతుర్తి

ఈనెల 15, నుండి 18వ తేదీ వరకు నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు



ప్రజా దీవెన ,తుంగతుర్తి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట పురిటిగడ్డ నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు తుంగతుర్తి నియోజకవర్గం నుండి తరలిరావడానికి ప్రజలు సంసిద్ధమయ్యారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తెలిపారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జమీందారీ, జాగీర్దారీ, భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో భూమి కొరకు, భుక్తి కొరకు, విముక్తికై, వెట్టిచాకిరి రద్దుకై సాగిన పోరాటంలో ముందు భాగాన ఉన్న తుంగతుర్తి నియోజకవర్గం నుండే ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారని అన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, కృష్ణమూర్తి, పోరెల్ల దాసు, తొట్ల మల్సూరు, దాయం భగవాన్ రెడ్డి, దాయం రాజిరెడ్డి, బొడ్డు గంగులు, వేసబోయిన ఎల్లప్పల పోరాట స్ఫూర్తితో ప్రతి గ్రామం నుండి ప్రజలు సభలకు రావడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. బండి యాదగిరి, అనిరెడ్డి రాంరెడ్డి, పగిడిమర్రి జాను, గాలి హనుమయ్య, మల్లెపాక మైసయ్యలు చిందించిన రక్తధారల నుండి రైతులు తరలివస్తున్నారని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో గ్రామ గ్రామాన, ఇంటింటి ప్రచారం నిర్వహించగా ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని పేర్కొన్నారు. మండల కేంద్రాలలో, గ్రామాలలో గోడ రాతలు, గోడ పత్రికలు, కరపత్రాల ద్వారా, మైక్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. శ్రీరాం సాగర్ కాలువ రెండవ దశ సాధనకు రైతు సంఘం ఆధ్వర్యంలో అవిశ్రాంత పోరాటం చేసి సాధించి, ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి తోడ్పడిందని అన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు తక్కువ వోల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఉప కేంద్రాలు, అదనపు పంపిణీ యంత్రాల కోసం పోరాడి సాధించి రైతాంగంలో ప్రతిష్ఠను పెంచుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతు సంఘం పోరాటాలకు వెన్నుదన్నుగా ఉండటానికి, సమరశీల పోరాటాల్లో మేము సైతం భాగస్వాములమవుతామని నల్లగొండ సభకు రావడానికి రైతాంగం, అణగారిన వర్గాల ప్రజలు సుముఖత వ్యక్తం చేస్తూ సిద్ధమవుతున్నారని అన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



ప్రజా దీవెన, కోదాడ: మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో అంగన్‌వాడీ 1, 2, 3, 4 సెంటర్ నందు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ పాల్గొని చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల విద్యాభ్యాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు తొలి మెట్టుగా నిలుస్తాయని, బాల్యం నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించాలని అన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మంచి ఆరోగ్యం అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని, వారి విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ జాన్ అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి,నాగమణి,ఆదిలక్ష్మి, అరుణ ,ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు, పత్తిపాక రామ్మూర్తి నాగేంద్రబాబు , ఆరిఫ్, లింగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తలూరులో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు రాజకీయాలకు అతీతంగా తరలిరండి

- సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపు



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, డివిజన్ నాయకులు సిలువేరు జానయ్య అన్నారు. శు క్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని,ఈ నెల 17న నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి సంబంధించిన కరపత్రాలను చిత్తలూరు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రూ. 16 లక్షల ప్రజాధనంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉండటం విచారకరమని, గ్రామంలో సుమారు 3 వేల మంది ప్రజలు నివసిస్తున్నప్పటికీ అత్యవసర వైద్య సేవల కోసం పైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాము, తేలు, కుక్కలు, కోతులు కరిచినప్పుడు, ఇతర అత్యవసర ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దూర ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వస్తోందని, ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభమైతే ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు, అత్యవసర చికిత్స సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య హక్కును నిర్లక్ష్యం చేస్తూ నిర్మించిన భవనాన్ని నిరుపయోగంగా ఉంచడం సమంజసం కాదని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని, లేనిపక్షంలో ఈ నెల 17వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని, ఈ ఆందోళనకు చిత్తలూరు గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలపాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి సాగర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల శంకర్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సిలివేరు సునీత, తుడి శ్రీశైలం, ఇంద్రకంటి శంబయ్య, బోడ శంబయ్య, గిరగాని యాదగిరి, రాజయ్య, వెంకన్న, గాదగాని అండాలు, నీలమ్మ, గుగ్గిళ్ల వెంకటయ్య, యాదగిరి, మరిపెల్లి వీరయ్య, చిత్తలూరు శంకర్, డేగల యల్లమ్మ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉందాం



శాలిగౌరారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నూతన పింఛన్లను అందజేసి లబ్ధిదారులకు అండగా నిలిచారని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలిగౌరారం మండల వ్యాప్తంగా నూతనంగా 1016 మందికి పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం చేయని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. మరోసారి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు.


దళితబంధు పథకం అక్రమాలపై సమాధానం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలి

రాజకీయ పబ్బం కోసం రైతుల సమస్యలను వాడుకోవద్దు: రావెళ్ల



ప్రజా దీవెన, కోదాడ: రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని, రైతుల సంక్షేమం గురించి మాట్లాడే ముందు గతంలో అధికారంలో ఉన్నప్పుడు కోదాడ నియోజకవర్గంలో దళితబంధు పథకం అమలులో జరిగిన అక్రమాలు, అవకతవకలు, అర్హులైన దళితులకు జరిగిన అన్యాయంపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రజాస్వామ్యంలో తప్పు కాదని, అయితే రైతుల కష్టాలను రాజకీయ విమర్శలకు అస్త్రాలుగా మలుచుకోవడం, ప్రతి అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం మాజీ ఎమ్మెల్యే స్థాయికి తగదని హితవు పలికారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే గతంలో అధికారంలో ఉ న్న సమయంలో రైతుల కోసం ఏం చేశారు? వారి సమస్యలను ఎంతవరకు పరిష్కరించారు? అమలు చేసిన పథకాల ద్వారా ఎంతమందికి ప్రయోజనం చేకూర్చారు? అనే విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో దళితబంధు పథకం అమలు సమయంలో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగిందా? లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం చోటుచేసుకుందా? అర్హులను పక్కనపెట్టి ఇతరులకు ప్రయోజనం కల్పించారా? పథకం అమలులో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నాయి? అనే ప్రశ్నలకు బొల్లం మల్లయ్య యాదవ్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దళితబంధు పథకం అమలులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, కుమ్మక్కు వ్యవహారాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గతంలో అధికారాన్ని అనుభవించిన వారు తమ పాలనలో జరిగిన పరిణామాలకు బాధ్యత వహించకుండా, ఇప్పుడు రైతుల సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర కల్పించడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, బోనస్ వంటి హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అందుకు భిన్నంగా రైతుల పేరుతో రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ పాలనలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పకుండా ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. ముందుగా దళితబంధు పథకం అమలులో జరిగిన పరిణామాలపై ప్రజలకు స్పష్టత ఇచ్చి, ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాట్లాడాలని రావెళ్ల కృష్ణారావు హితవు పలికారు. రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం చేసే విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలను తెలుసుకున్న ప్రజలే ఇలాంటి విమర్శలకు తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ అన్ని రంగాలలో అభివృద్ధి



ప్రజా దీవెన,కోదాడ: కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గ అన్ని రంగా లలో అభివృద్ధి చెందు తుందని తమ్మర కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు కోదాడ పట్టణంలో ఆర్ యస్ వి ఫంక్షన్ హాల్ లో నూతన పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ పత్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తమ్మల బండ పాలెం గ్రామానికి చెందిన దివ్యాంగులు, వితంతులు, ఒంటరి మహిళ లు26 మందికి పెన్షన్ పత్రాలను అందజేశారుఇ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల రాధాకృష్ణ సామినేని నరేష్ లు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం అన్ని రంగాలలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మంజూరు చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంవలో తమ్మర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల రాధాకృష్ణ, సామినేని నరేష్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు, మూడవ వార్డు కౌన్సిలర్ వంగూరు గోపి, నన్నే సాహెబ్ , ఎస్ కే సోందుమియా , రంగారెడ్డి, ఫిరోజ్ , కమతం వెంకటయ్య , నిడిగొండ కనకయ్య , కోదాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా నల్గొండను తీర్చిదిద్దాలి

పిల్లలే దేశానికి భవిష్యత్తు వారి భద్రత, భవిష్యత్తు సమాజ అందరి బాధ్యత

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్



ప్రజా దీవెన నల్లగొండ: నల్గొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీ ర్చిదిద్దేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలు పునిచ్చారు. పిల్లలే దేశానికి భవి ష్యత్తు అని, విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దా ల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బాలికల హాస్టళ్లలో పూర్తిగా మహిళా సిబ్బందినే నియమించాలని, అధికారుల ను ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్‌కార్డ్ (NCORD) సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్ల పరిసర ప్రాంతాల్లో గంజాయి, మద్యం, సిగరెట్లు, గుట్కా వంటి మత్తు పదార్థాలు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారా అనే విషయాన్ని గుర్తించి, అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇప్పించాలని తెలిపారు. పాఠశాలల పరిధిలో గుట్కా, పాన్, సిగరెట్లు విక్రయించే దుకాణాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిడమనూరు స్కావెంజర్ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల నేపథ్యంలో బాలికల హాస్టళ్లలో మహిళా సిబ్బందిని మాత్రమే నియమించాలని, పురుష సిబ్బందికి ఎలాంటి అవకాశం కల్పించకూడదని అధికారులను ఆదేశించారు. పెద్దవూర బాలుర హాస్టల్‌లో జరిగిన ఘటనపై సంబంధిత జిల్లా అధికారి (డీటీడబ్ల్యూఓ) ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. దేవరకొండ ప్రాంతంలో మద్యం విక్రయాలకు సంబంధించి పలు కేసులు నమోదవుతున్నాయని, కిరాణా దుకాణాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి వెంటనే మూసివేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులకు నిపుణులైన కౌన్సిలర్ల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించాలని, 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు యోగా నేర్పించాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, మంచి ఆలోచనా విధానం పెంపొందించేలా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో జువెనైల్ క్రైమ్ లు, మై నర్ గ్యాంగ్ కేసులు నమోదు కా వడం ఆందోళనకరమని, ఇలాం టి ఘటనలు పునరావృతం కా కుండా ముందస్తు చర్యలు తీసు కోవాలని సూచించారు.జిల్లా ఎ స్పీ శరత్‌చంద్ర పవర్, జిల్లా రెవె న్యూ అధికారి దశరథ ,జిల్లా అ టవీ శాఖ అధికారి రాజ శేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో వైభవంగా 'ఊంజల్ సేవ'

కార్తీక మాస రద్దీ, ఎండల దృష్ట్యా భక్తుల కోసం ప్రత్యేక జర్మన్ షెడ్ల ఏర్పాటు

ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి 'ఊంజల్ సేవ'ను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి శాస్త్రోక్తంగా ఊంజల్ సేవోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు

కార్తీక మాసం సందర్భంగా రానున్న రోజుల్లో యాదగిరిగుట్టకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో.. ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సత్యనారాయణస్వామి వ్రత పూజలు జరిపించుకునే భక్తుల కోసం కొండ కింద వ్రత మండపం వద్ద ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. ఎల్ నినో ప్రభావం కారణంగా శీతాకాలంలో సైతం ఎండాకాలం



వలె ఎండలు మండుతుండటంతో భక్తులు ఇబ్బంది పడకుండా కొండ కింద భారీ జర్మన్ షెడ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో భవానీ శంకర్ వెల్లడించారు. భక్తులు తలదాచుకోవడానికి, సేద తీరడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వ్రతాలు ముగించుకున్న భక్తులు సులభంగా ప్రసాదం పొందేందుకు వీలుగా వ్రత మండపం వద్దనే ప్రత్యేక ప్రసాద విక్రయ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చారు. దీనితో పాటు భక్తుల దాహార్తిని తీర్చేందుకు వ్రత మండపం వద్దనే తాగునీటి సదు-పాయాన్ని కూడా కల్పించారు.

యాదగిరిగుట్టలో 'కార్తీక' సందడి

వ్రత పూజలతో సత్యదేవుడికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

శుక్రవారం వ్రత పూజలు జరిపించుకున్న 326 మంది దంపతులు

ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కార్తీక పూజలు జరిపించుకునే భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. కార్తీకమాస పూజల్లో భాగంగా శుక్రవారం సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మొత్తం ఆరు బ్యాచుల్లో వ్రత పూజలు నిర్విరామంగా కొనసాగాయి. అర్చకులు శాస్త్రోక్తంగా వ్రతాలను నిర్వహించగా, దంపతులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు గర్భగుడిలోని స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని

మొక్కులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్టలో ఆరు బ్యాచులు, పాతగుట్టలో కలిపి ఒక్కరోజే మొత్తం 326 మంది దంపతులు సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. మొదటి బ్యాచ్ లో 62, రెండో బ్యాచ్ లో 83, మూడో బ్యాచ్ లో 81, నాలుగో బ్యాచ్ లో 47, ఐదో బ్యాచ్ లో 14, ఆరో బ్యాచ్ లో 13, పాతగుట్ట లో 26 కలిపి మొత్తం 326 జంటలు వ్రత పూజలు జరిపించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో వ్రతాలు, స్వామివారి దర్శనాలు ప్రశాంతంగా సాగాయి.

రూ.7.32 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు

నాగర్‌కర్నూల్ ఇరిగేషన్ శాఖ డీఈఈపై ఏ సీ బీ కేసు, పది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు



ప్రజా దీవెన, హైదరాబాద్ : అవినీతి అధికారుల అక్రమ సంపాదనపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి కొరడా ఝళిపించింది. నాగర్‌క ర్నూల్ జిల్లా నీటిపారుదల, సి. ఏ.డి శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రా గిరి సత్యనారాయణపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది. ఆయన ఉద్యోగ కాలంలో అక్రమ మార్గా ల ద్వారా భారీగా ఆస్తులు కూడ బెట్టినట్లు వచ్చిన ఆరోపణల నే పథ్యంలో ఏసీబీ అధికారులు న వంబర్ 12న ఏకకాలంలో పది ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కర్మాన్‌ఘాట్ లో ని మాధవరం సెరెనిటీ అపార్ట్ మెంట్‌లో ఆయన నివాసంతో పా టు బంధువులు, స్నేహితులు, బి నామీలు, సన్నిహితులకు సం బంధించిన ప్రాంతాల్లో అధికారు లు తనిఖీలు చేపట్టారు.ఈ సో దాల్లో భారీగా స్థిర, చరాస్తు లకు సంబంధించిన పత్రాలు వెలుగు లోకి వచ్చాయి.

గుర్తించిన ప్రధాన ఆస్తులు ఇవే

మహేశ్వరం మండలం తుక్కుగూ డలో 342 గజాల స్థలంలో నిర్మిం చిన 5,200 చదరపు అడుగుల ట్రిప్లెక్స్ విల్లా, కర్మాన్‌ఘాట్ గేటెడ్ కమ్యూనిటీలో 3-దీఎఖ ఫ్లాట్, నాగోల్ రాక్‌టౌ న్‌లో 2-దీఎఖ అ పార్ట్‌మెంట్, వనపర్తి జిల్లా షా పూర్ గ్రామంలో 25 ఎకరాల వ్య వసాయ భూమి, నాగర్‌కర్నూ ల్‌లో తొమ్మిది ఖాళీ స్థలాలు, షా పూర్ గ్రామంలో ఫామ్‌హౌస్‌కు సంబంధించిన పత్రాలు.

బంగారం, వెండి.. ఐదు వాహనా లు స్వాధీనం

సోదాల్లో సుమారు 50 తులాల బంగారు ఆభరణాలు, 2.8 కిలో ల వెండి వస్తువులను అధికారు లు గుర్తించారు. వీటితో పాటు మహీంద్రా శఖఎ 7శూ, మహీం ద్రా ఎఖఎ 300, మారుతి సెలెరి యో, హ్యుందాయ్ శాంత్రో, బొ లెరో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

మార్కెట్ విలువ మరింత ఎక్కు వ

ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల పత్రాల విలువ రూ.7,32,6 6,58 1గా ఏసీబీ అధికారులు వెల్లడిం చారు. అయితే స్థిర, చరాస్తుల వాస్తవ మార్కెట్ విలువ పత్రాల్లో పేర్కొన్న విలువ కంటే అనేక రె ట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తు న్నారు. మరికొన్ని ఆస్తులకు సం బంధించి తనిఖీలు కొనసాగుతు న్నాయి. అవినీతి నిరోధక చట్టం 1988లో ని సెక్షన్లు 13(1)(బి), 13(2) కిం ద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమాస్తుల వ్యవ హారంపై పూర్తి స్థాయిలో విచార ణ కొనసాగుతోంది. దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

లంచం అడిగితే 1064కు ఫిర్యా దు చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చే యాలని అధికారులు సూచిం చారు.వాట్సాప్: 94404461 06, ఫేస్‌బుక్: Telangana ACB,ఎక్స్: @Telangana ACB లతో పాటు ప్రభుత్వ కా ర్యాలయాలు, ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీబీ క్యూఆర్ కోడ్‌ల ద్వారా కూడా ఫి ర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదా రుల పేర్లు, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.అక్రమ సంపాద నపై ఏసీబీ నిఘా మరింత కఠి నం కావడంతో అవినీతి అధికా రుల్లో కలవరం మొదలైంది.

యాదగిరిగుట్టలో ఘనంగా 'నాగుల చవితి' వేడుకలు



ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్ర పరిసరాల్లో నాగుల చవితి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ పరిసరాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ పాత ఘాట్ రోడ్డులోని నాగదేవత పుట్ట వద్ద భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి, పుట్టకు పసుపు, కుంకుమలతో అలంకరించి భక్తితో పాలు పోశారు. నాగదేవతకు ఇష్టమైన చలిమిడి, నువ్వుల ఉండలు, అరటిపండ్లు, పూలు, ధూపదీప నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితి పర్వదినాన నాగదేవతను ఆరాధించి, పుట్టలో పాలు పోయడం వల్ల సర్పదోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే కుటుంబంలో అంతా మంచే జరుగుతుందని, సంతాన ప్రాప్తి కలుగుతుందని, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు.

నారసింహుడి సేవలో ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి



ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర సమాచార కమిషనర్(ఆర్టీఐ) బోరెడ్డి అయోధ్య రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఏఈవో అశోక్ లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు.

నాలుగో వన్డేలో భారత్‌కు ఘోర పరాజయం

244 పరుగులతో న్యూజిలాండ్ చారిత్రక విజయం!

334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా

89 పరుగులకే టీమిండియా ఆలౌట్

తొలి ఓవర్‌లోనే రోహిత్, కోహ్లీ, అయ్యర్ ఔట్

27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టిన మాట్ హెన్రీ

ఆదివారం జరిగే ఐదో వన్డే నిర్ణయాత్మకం



న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బ తీశాడు. మొత్తంగా 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. దీంతో నాలుగో వన్డేలో న్యూజిలాండ్ 244 పరుగుల భారీ తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. 334 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా 89 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2-1కి తగ్గింది. ఆదివారం ఇదే మైదానంలో జరిగే చివరి మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది. ఒక్క పరుగు కూడా చేయకముందే భారత జట్టు పతనం మొదలైంది. హెన్రీ వేసిన తొలి బంతికే ఫిన్ అలెన్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ శర్మ వెనుదిరిగాడు. ఆ తర్వాత నాలుగో బంతికి విరాట్ కోహ్లీ బౌల్డ్ అయ్యాడు. హెన్రీ అదే ఊపులో ఓ చక్కని ఇన్‌స్వింగర్‌తో శ్రేయస్ అయ్యర్‌ను ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించినా.. రివ్యూలో నిర్ణయం న్యూజిలాండ్‌కు అనుకూలంగా వచ్చింది. భారత వన్డే క్రికెట్ చరిత్రలో రోహిత్, కోహ్లీ ఒకే మ్యాచ్‌లో డకౌట్ కావడం ఇది రెండోసారి. ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్ (5)ను కైల్ జేమీసన్ ఔట్ చేయడంతో భారత్ 9 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. 1983 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో మ్యాచ్‌లోనూ భారత్ ఇదే దశలో 9/4తో నిలిచింది. అప్పట్లో కపిల్ దేవ్ అద్భుతంగా ఆడి 175 పరుగులతో జట్టును ఆదుకున్నాడు. ఈసారి మాత్రం అలాంటి ఇన్నింగ్స్ ఆడేవారు కరవయ్యారు. అక్షర్ పటేల్ (21), ఇషాన్ కిషన్ (27) ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 44 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ సాధించి పెట్టే ప్రయత్నం చేశారు. అయితే అక్షర్‌ను మాథ్యూ ఫిషర్ వెనక్కి పంపాడు. రెండో స్పెల్‌కు వచ్చిన హెన్రీ.. తన తొలి బంతికే ఇషాన్‌ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత 143 కిలోమీటర్లకు పైగా వేగంతో వేసిన బౌన్సర్‌తో ఫిషర్.. ఆకిబ్ నబీని పెవిలియన్‌కు పంపాడు. కుల్దీప్ యాదవ్‌ను బౌల్డ్ చేయడంతో హెన్రీ ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. నమన్ ధీర్ (21) కాసేపు ఎదురుదాడికి దిగాడు. ఫిషర్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదినా.. చివరకు ఎక్స్‌ట్రా కవర్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గుర్నూర్ బ్రార్‌ను బౌల్డ్ చేయడంతో హెన్రీ భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ఫిషర్ మూడు వికెట్లు పడగొట్టగా.. జేమీసన్ ఆరు ఓవర్లలో కేవలం 12 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ఏడాది విరామం తర్వాత వన్డేల్లో బరిలోకి దిగిన హెన్రీ మాత్రం భారత బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. అంతకుముందు న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 333 పరుగులు చేసింది. విల్ యంగ్ (125) శతకంతో చెలరేగగా.. టిమ్ సీఫెర్ట్ (58) అర్ధశతకంతో రాణించాడు. అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. ఆకిబ్ నబీ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో ఆదివారం జరిగే నిర్ణయాత్మక మ్యాచ్‌పై ఆసక్తి పెరిగింది.


అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కోలేని బంతులేవీ ఉండవు..

కారణాలు చెప్పొద్దు: నేటి ఓటమిపై గంభీర్ సీరియస్



అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కోలేని బంతులు అంటూ ఏవీ ఉండవని, ప్రత్యర్థి బౌలర్లు మ్యాచ్‌ను శాసించే పరిస్థితి తీసుకురాకుండా బ్యాటర్లే సవాలును స్వీకరించి ఆడాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. శుక్రవారం బే ఓవల్ మైదానంలో న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు 244 పరుగుల తేడాతో ఘోర పరాజయం చవిచూసిన అనంతరం గంభీర్ మీడియాతో మాట్లాడాడు. బ్యాటర్లు తమ వైఫల్యాలను సమర్థించుకోవడానికి ఎలాంటి కారణాలు లేవని కుండబద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్ మ్యాట్ హెన్రీ అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడని, అయితే ఆ దాడిని ఎదుర్కొనే సమర్థత భారత బ్యాటర్లకు ఉండాలని గంభీర్ పేర్కొన్నాడు. "అంతర్జాతీయ స్థాయిలో, ఆడలేని బంతులు ఉండవు. హెన్రీ మంచి ప్రాంతాల్లో బంతులు వేశాడు, కానీ దాన్ని బ్యాటర్లు తిప్పికొట్టాల్సింది. పిచ్‌పై పెద్దగా స్వింగ్ లేదా విపరీతమైన సీమ్ మూవ్‌మెంట్ ఏమీ లేదు. పిచ్‌ను సాకుగా చూపలేం. కదలికలను అధిగమించడమే బ్యాటర్ బాధ్యత. బంతి స్వరూపం కంటే వారు వేసిన లెంగ్త్‌ల వల్లే మనకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మన ఆటగాళ్లు క్రీజుకే పరిమితమైపోయారు" అని గంభీర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 333 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. మ్యాట్ హెన్రీ కెరీర్ బెస్ట్ గణాంకాలతో (6/27) చెలరేగడంతో భారత్ కేవలం 26.4 ఓవర్లలో 89 పరుగులకే ఆలౌటైంది. వన్డే చరిత్రలో భారత్‌కు పరుగుల పరంగా ఇది రెండో అతిపెద్ద పరాజయం కావడం గమనార్హం. రాబోయే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుంటే పదే పదే బ్యాటింగ్ లైనప్ కుప్పకూలడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని గంభీర్ అంగీకరించాడు. "90 లోపే ఆలౌట్ అయినప్పుడు ఆందోళన సహజం. ప్రపంచకప్ జరిగే వేదికలకు ఇక్కడి పరిస్థితులు దాదాపు సమానంగా ఉంటాయి. గత మ్యాచ్‌లో కూడా మనం 7 వికెట్లు కోల్పోయాం. అందుకే మనం మానసికంగా, సాంకేతికంగా మరింత సన్నద్ధం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో వికెట్ కోల్పోకుండా 35 నుంచి 40 పరుగులు చేసినా సరిపోతుంది. జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, చివరి మ్యాచ్ నాటికి తప్పకుండా పుంజుకుంటామని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. ఫీల్డింగ్‌లో చేసిన తప్పిదాలు కూడా జట్టు ఓటమికి కారణమయ్యాయని గంభీర్ పేర్కొన్నాడు. శతకం సాధించిన విల్ యంగ్ (108 బంతుల్లో 125) ఇచ్చిన సులువైన క్యాచ్‌లను జారవిడవడం మ్యాచ్‌ను న్యూజిలాండ్ వైపు తిప్పిందన్నాడు. "ఆకిబ్ నబీ బౌలింగ్‌లో దురదృష్టం వెంటాడింది. విల్ యంగ్ క్యాచ్ పట్టుకుని ఉంటే మ్యాచ్ పరిస్థితి మరోలా ఉండేది. క్యాచ్‌లు వదిలేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు" అని అన్నాడు. అయితే ఘోర ఓటమి ఎదురైనప్పటికీ భారత బౌలింగ్ విభాగాన్ని గంభీర్ సమర్థించాడు. దేశం తరఫున ఆడే ప్రతి ఆటగాడిపై తనకు విశ్వాసం ఉందని, న్యూజిలాండ్‌ను కట్టడి చేసేందుకు బౌలర్లు తీవ్రంగా శ్రమించారని చెప్పాడు. అక్షర్ పటేల్, గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీ తలో రెండు వికెట్లు తీసి మెరుగైన ప్రదర్శన కనబరిచారని కొనియాడాడు. ఈ పరాజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2-1కి తగ్గింది. సిరీస్ విజేతను నిర్ణయించే ఐదో, ఆఖరి వన్డే ఆదివారం ఇదే బే ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలతో ఉండగా, విజయం సాధించి సిరీస్‌ను సమం చేయాలని న్యూజిలాండ్ భావిస్తోంది.

ఖవాజా ఆరోపణలు శుద్ధ అబద్ధం.. అదంతా చెత్త వాగుడు: పాట్ కమిన్స్



ఆస్ట్రేలియా క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా అప్రతిష్ట పాలు చేసిన 'శాండ్‌పేపర్ గేట్' వివాదం మరోసారి భగ్గుమంది. రిటైర్డ్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథలో చేసిన ఆరోపణలపై ఆ జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. బాల్ టాంపరింగ్ కుట్ర గురించి జట్టులోని అందరికీ తెలుసని ఖవాజా చెప్పడం నూటికి నూరు శాతం తప్పని, అదొక శుద్ధ అబద్ధమని కమిన్స్ స్పష్టం చేశాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో బంతిని దెబ్బతీసేందుకు కొందరు ఆసీస్ ఆటగాళ్లు శాండ్‌పేపర్ వాడటం పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరిపిన క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ).. డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్‌లను మాత్రమే దోషులుగా తేల్చి, వారిపై నిషేధం విధించింది. అయితే, తాజాగా విడుదలైన తన ఆత్మకథలో ఖవాజా ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చాడు. బాల్ టాంపరింగ్ కుట్ర జట్టులోని అందరికీ, ముఖ్యంగా బౌలర్లకు కూడా తెలుసని ఆరోపించాడు. ఈ విషయమై తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడిన కమిన్స్, ఖవాజా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాడు. "మైదానంలోకి శాండ్‌పేపర్ తీసుకెళుతున్న విషయం మాకు తెలుసని ఆయన అంటే, అది 100 శాతం తప్పు. ఈ మాట నేను గత ఎనిమిదేళ్లుగా చెబుతూనే ఉన్నాను. అంతకంటే తీవ్రంగా, ఈ కుట్రకు నేను, మరికొందరు సూత్రధారులమని ఆయన ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా నిరాధారమైన చెత్త వాగుడు" అని కమిన్స్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఖవాజా వ్యాఖ్యలకు వార్నర్ మద్దతు తెలుపగా, అప్పటి కోచ్ డారెన్ లీమన్, బ్యాటింగ్ కోచ్ గ్రేమ్ హిక్‌తో పాటు మిచెల్ స్టార్క్ ఈ ఆరోపణలను ఖండించారు. ఖవాజా చాలా తేలికగా, బాధ్యతారహితంగా తమ జీవితాలు, ప్రతిష్ఠతో ఆడుకుంటున్నారని కమిన్స్ ఆవేదన వ్యక్తం చేశాడు. "ఉస్మాన్ నా స్నేహితుడే కావచ్చు, కానీ స్నేహితులు ఒకరి ప్రతిష్ఠను ఇంత తేలికగా తీసుకోరు. ఆయన తన పుస్తకంలో నాపై, జట్టులోని అనేక మందిపై, ఆస్ట్రేలియా క్రికెట్‌పై నిందలు వేశారు" అని అన్నాడు. ఈ వివాదంపై మళ్లీ విచారణ జరపబోమని క్రికెట్ ఆస్ట్రేలియా ఇప్పటికే స్పష్టం చేసింది. 2018 నాటి జట్టులో గెలుపు కోసం కొన్నిసార్లు అహంకారం కనిపించేదని అంగీకరించిన కమిన్స్, కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాక జట్టు సంస్కృతిని పూర్తిగా మార్చానని వివరించాడు.

తనను ఔట్ చేసిన బౌలర్‌కు కోహ్లీ అరుదైన బహుమతి



మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినా.. ఆట ముగిశాక పరస్పరం గౌరవించుకోవడంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఎప్పుడూ ముందుంటాడు. న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో భారత బ్యాటింగ్ పతనానికి కారణమైన కివీస్ పేసర్ మాట్ హెన్రీకి తన జెర్సీని బహుమతిగా ఇచ్చి మరోసారి క్రీడాస్ఫూర్తిని చాటాడు. మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో హెన్రీ నిప్పులు చెరిగే బంతులతో భారత్‌ను దెబ్బతీశాడు. తన వన్డే కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేస్తూ 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్ చేశాడు. వన్డేల్లో భారత్ తొలి 3 వికెట్లను పరుగులేమీ చేయకుండానే కోల్పోవడం ఇదే తొలిసారి. హెన్రీ బౌలింగ్‌లో నాలుగు బంతులాడి డకౌటైన కోహ్లీ.. మ్యాచ్ అనంతరం అతడిని అభినందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్న హెన్రీని కలిసి తన టీమిండియా జెర్సీని అందించాడు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ మ్యాచ్ గురించి కాసేపు మాట్లాడుకున్నారు. కోహ్లీని హెన్రీ ఐదో బంతికి క్లీన్‌బౌల్డ్ చేశాడు. తొలుత బయటకు వెళ్లేలా బంతులు వేసిన అతడు.. ఆ తర్వాత లోపలికి దూసుకొచ్చే బంతితో కోహ్లీని బోల్తా కొట్టించాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్‌ను రివ్యూ ద్వారా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (27), అక్షర్ పటేల్ (21), నమన్ ధీర్ (21) కొంత పోరాడినా భారత్ లక్ష్యం దిశగా సాగలేకపోయింది. రెండోసారి బౌలింగ్‌కు వచ్చిన హెన్రీ మరో మూడు వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ భారీ విజయానికి బాటలు వేశాడు. మ్యాచ్ అనంతరం హెన్రీ మాట్లాడుతూ.. గాలి బలంగా వీస్తుండడంతో పెద్దగా ప్రయోగాలు చేయకుండా సాధారణంగానే బౌలింగ్ చేశానని చెప్పాడు. కొత్త బంతితో బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టేందుకు కొద్దిసేపు మాత్రమే అవకాశం ఉంటుందని, వికెట్లను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేశానని వివరించాడు. తొలి ఓవర్లో బంతి అనూహ్యంగా స్వింగ్ కావడం తనకు కలిసొచ్చిందన్నాడు.



పవన్ కళ్యాణ్ కి ఓజీ అంటే అంత ఇష్టం ఉండటానికి కారణం ఏంటి?

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎక్కువ సంఖ్యలో ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న నటుడు పవన్ కళ్యాణ్... కెరీర్ స్టార్టింగ్ లో వరుస సక్సెస్ లతో అలరించాడు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా పదవి బాధ్యతలను కొనసాగిస్తున్నాడు. అభిమానుల కోరిక మేరకు సమయం దొరికినప్పుడు సినిమాలు చేస్తున్నాడు. పవన్ కళ్యాణ్ ఈమధ్య కాలం లో చేసిన సినిమాల్లో 'ఓజీ' సూపర్ హిట్ గా నిలిచింది. పవన్ కళ్యాణ్ కి పర్సనల్ గా ఈ సినిమా అంటే చాలా ఇష్టం...ప్రస్తుతం 'ఓజీ 2' గురించి చర్చలు నడుస్తున్నాయి... నిజ జీవితం లో పవన్ కళ్యాణ్ కి మార్షల్ ఆర్ట్స్ అంటే చాలా ఇష్టం. తను యంగ్ ఏజ్ లో ఉన్నప్పుడు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే గురువు కోసం చాలా రోజులు తిరిగాడట. అందుకే కెరీర్ స్టార్టింగ్ లో బాక్సింగ్ కి, మార్షల్ ఆర్ట్స్ కి ప్రాధాన్యం ఉన్న సినిమాలను చేశాడు. ఒకవేళ వాటికి ప్రాముఖ్యత లేకపోయినా సినిమాల్లో వాటి కోసం కొన్ని సీన్స్ పెట్టేవాడు. ఇక ఓజీ సినిమాలో ఆయన మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న వ్యక్తిగా కనిపించాడు. దానికి తోడు కటారా పట్టుకొని రౌడీలను నరుకుతాడు. దాంతో ప్రేక్షకులకు, ఫ్యాన్స్ కి ఈ సినిమా విపరీతంగా నచ్చేసింది. ఓజీ మూవీ సెట్స్ మీద ఉన్నప్పుడే పవన్ కళ్యాణ్ సెకండ్ పార్ట్ కూడా చేద్దాం అని సుజీత్ కి చెప్పాడట. కొద్ది రోజుల కిందట ఓజీ 2 కి సంబంధించిన చర్చలు జరిగాయి. కానీ పవన్ కళ్యాణ్ కి హెల్త్ బాగాలేకపోవడం, ఈ లోపే ఎలక్షన్స్ రావడంతో ప్రస్తుతానికి ఆ ప్రాజెక్ట్ ను పక్కన పెట్టారు. అందుకే సుజీత్ ఇప్పుడు నాని తో 'బ్లడీ రోమియో' మూవీ చేస్తున్నాడు. ఇది కంప్లీట్ అయ్యాక ఓజీ 2 ని సెట్స్ మీదకి తీసుకువస్తారట. పవన్ కళ్యాణ్ నిజ జీవితంలో ఎలా ఉంటాడో ఈ మూవీలో క్యారెక్టర్ కూడా అలానే ఉండటం తో ఆయన ఎక్కువగా కనెక్ట్ అయ్యారట. అందుకే గంభీరా పాత్రలో నటించడానికి ఆయన ఆసక్తిగా ఉన్నాడట. మొదటి పార్ట్ లో గంభీరా అవసరం రావడం తో ముంబై కి వచ్చి తన పని పూర్తి చేసుకొని వెళ్ళిపోతాడు. ఇప్పుడు మరోసారి ముంబై ప్రజలకు జరిగే అన్యాయాన్ని ఎదిరించడానికి వస్తాడట. ఇందులో పాలిటిక్స్ కి ప్రాధాన్యత ను ఇస్తూ కథ ను సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది.


క్యాన్సర్‌ను జయించిన బిగ్‌బాస్ బ్యూటీ.. సర్జరీ తర్వాత ఎమోషనల్ పోస్ట్!

సినిమా తారల జీవితాలు బయటకు ఎంతో అందంగా కనిపిస్తాయి. కానీ కెమెరా వెనుక వారు ఎదుర్కొనే వ్యక్తిగత సమస్యలు.. ఆరోగ్య ఇబ్బందులు చాలామందికి తెలియవు. తాజాగా టాలీవుడ్ నటి.. బిగ్‌బాస్ ఫేమ్ మోనాల్ గజ్జర్ తన ఆరోగ్యానికి సంబంధించిన విషయాన్ని వెల్లడించి అభిమానులను షాక్‌కు గురిచేశారు. తనకు పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలిందని.. ఈ మధ్యనే శస్త్రచికిత్స చేయించుకున్నట్లు ఆమె సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం సర్జరీ విజయవంతంగా పూర్తయిందని..క్రమంగా కోలుకుంటున్నానని తెలిపారు. మోనాల్ గజ్జర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. అల్లరి నరేష్ హీరోగా నటించిన సుడిగాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఆమె, ఆ తర్వాత బ్రదర్ ఆఫ్ బొమ్మాలి వంటి చిత్రాల్లోనూ నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాలతో పాటు టెలివిజన్ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా తెలుగు బిగ్‌బాస్ సీజన్ 4లో పాల్గొనడంతో ఆమెకు మరింత పాపులారిటీ వచ్చింది. ఈ షో ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యారు. అనంతరం బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన అల్లుడు అదుర్స్ సినిమాలో ఒక ఐటమ్ సాంగ్లో కనిపించి అలరించారు. అయితే తాజాగా ఆమె పంచుకున్న ఆరోగ్య సమాచారం మాత్రం అభిమానులను కలచివేసింది. తనకు పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించడంతో వైద్యుల సలహా మేరకు ఆపరేషన్ చేయించుకున్నట్లు మోనాల్ తెలిపారు. ఈ సమస్యను ఎదుర్కొని ప్రస్తుతం కోలుకుంటున్నానని చెప్పడం అభిమానులకు కొంత ఊరటనిచ్చింది. తన ఆరోగ్య పరిస్థితి గురించి బహిరంగంగా మాట్లాడటం ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ప్రయత్నం కూడా చేశారు. ఈ క్రమంలో ఈ నటి..జీవితంలో కెరీర్, కుటుంబం, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. శరీరంలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపించినా, ఆరోగ్యంపై సందేహాలు ఉన్నా అలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం కూడా ఎంతో అవసరమని గుర్తుచేశారు. అంతేకాదు, మహిళల్లో క్యాన్సర్ నివారణపై అవగాహన పెంచేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను కూడా ప్రస్తావించారు. ముఖ్యంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణకు సంబంధించి సరైన వైద్య సలహా తీసుకోవాలని తెలిపింది. ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



అల్లు స్నేహారెడ్డి ఈ కొత్త రోల్ షాకిస్తోందే!

భారతదేశ సంస్కృతి– సాంప్రదాయాల గురించే కాదు.. భారతీయ సంస్కృతిలో భాగమైన చారిత్రక నిర్మాణాల గురించి ప్రచారం చేయడం కూడా ఒక గొప్ప విషయం. అలాంటి ఒక గొప్ప పనికి పూనుకున్నారు అల్లు స్నేహా రెడ్డి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సతీమణిగా కంటే తనదైన ఇండివిద్యువాలిటీతో అందరి దృష్టిని ఆకర్షించే స్నేహా తన కెరీర్‌లో ఒక కొత్తదనం నిండిన ప్రతిష్ఠాత్మకమైన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. భారతదేశపు మొట్టమొదటి స్టెప్‌వెల్ ఆర్ట్ బినాలే (మెట్ల బావుల కళా ఉత్సవం) అయిన –బావోలి ఆర్ట్ సంగం– సంస్థకు ఫౌండింగ్ ఛైర్‌పర్సన్ (కల్చర్ ఢ హెరిటేజ్)గా నియమితులయ్యారు. ఇప్పటివరకు తన వ్యాపార వ్యవహారాలు.. ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌తో గుర్తింపు పొందిన స్నేహారెడ్డి ఇప్పుడు దేశ కళా, సాంస్కృతిక రంగాల్లో కీలక బాధ్యతలు చేపట్టారు. భారతదేశంలోని ప్రాచీనమైన చారిత్రక మెట్ల బావుల (స్టెప్ వెల్స్) అద్భుత నిర్మాణ కౌశలాన్ని.. వాటి సాంస్కృతిక ప్రాముఖ్యతను తిరిగి వెలుగులోకి తీసుకురావడమే ఈ –బావోలి ఆర్ట్ సంగం– ప్రధాన లక్ష్యం. నీరు.. కళ .. భారతీయ నాగరికతల మధ్య ఉన్న విడదీయరాని.. శాశ్వత సంబంధాన్ని నేటి తరానికి పరిచయం చేయడానికి ఈ వేదిక ద్వారా కృషి చేయనున్నారు. భారతదేశపు ఘనమైన వారసత్వ సంపదను భావి తరాలకు అందించే దిశగా ఇది ఒక అర్థవంతమైన ముందడుగు.



100 అడుగుల క్రేన్ ప్రమాదం నుంచి కాపాడిన అదృశ్య హస్తం!

అప్పడప్పడు సెట్స్ లో అనుకోని ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. కొన్నిసార్లు అవి ప్రాణాల మీదకు సైతం వస్తుంటాయి. తాజాగా చందమామ కాజల్ అగర్వాల్ విషయంలో అలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. కమల్ హాసన్- శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన -ఇండియన్ 2-షూటింగ్ సమయంలో చోటు చేసుకున్న ఓ ఘోర క్రేన్ ప్రమాదం నుంచి కాజల్ తృటిలో ప్రాణాలతో బయటపడిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. 2020లో చెన్నైలోని ఈవీపీ ఫిల్మ్ సిటీలో -ఇండియన్ 2- షూటింగ్ జరుగుతున్న సమయంలో ఓ పెను విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంలో ముగ్గురు చిత్ర యూనిట్ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సరిగ్గా ప్రమాదం జరగడానికి కొన్ని క్షణాల ముందు కాజల్...కమల్ హాసన్ ఆ క్రేన్ కిందే నిలబడి ఉన్నామని అయితే ఏదో తెలియని శక్తి తనను వెనక్కి లాగినట్లు అనిపించిందని కాజల్ వివరించారు. ఆ క్షణంలో తాను ఒక్క అడుగు వెనక్కి వేయడం వల్లే భారీ క్రేన్ తనపై పడకుండా పక్కనే కుప్పకూలిందన్నారు. కళ్ల ముందే అంత పెద్ద ప్రమాదం జరగడం.. సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్ర భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భయానక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు మెదులుతూనే ఉన్నాయ న్నారు. ఆ ఘటన తర్వాత జీవితం పట్ల తన దృక్పథమే పూర్తిగా మారిపోయిందన్నారు. ఆ ప్రమాదం తనకు ఓ పునర్జన్మ లాంటిదని.. దేవుడి దయ వల్లే ఆ రోజు క్షేమంగా బయట పడగలిగానని కాజల్ ఎమోషనల్ అయ్యారు. ప్రతి క్షణాన్ని ఎంతో విలువైనదిగా భావించాలని.. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరని ఆ ఘటన తనకు గొప్ప జీవిత పాఠాన్ని నేర్పిందన్నారు. ఆ చేదు జ్ఞాపకం నుంచి కోలు కోవడానికి చాలా సమయం పట్టిందని వెల్లడించారు. అయితే ఈ విషయాన్ని కాజల్ ఇంతకాలం దాచి పెట్టడం వెనుక అభిమానుల ఆందోళన ఉంటుందని గుర్తించింది. తృటిలో కాజల్ ప్రాణాపాయం నుంచి తప్పించుకుందని తెలిస్తే? మీడియాలో రకరకాల ప్రచారాలకు అవకాశం ఉంటుంది. ఘటన మరింత హైలైట్ అవుతుంది. ఈ నేపథ్యంలో కాజల్ ఈ విషయాన్ని ఇంత వరకూ ఎక్కడా రివీల్ చేయలేదు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA